


# విజయభాను


45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 13-02-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 124 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# ఏపీకి ప్రత్యేక హోదా

## ఎజెండా నుంచి తొలగించిన కేంద్ర హోంశాఖ

**17న కేంద్ర హోంశాఖ కీలక సమావేశం**




**సమావేశంలో చర్చకు వచ్చే ప్రధాన అంశాలు.. త్రిసభ్య కమిటీ ఎజెండాలో 9 అంశాలు...**

- ఎజెండా 1: ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ విభజన
- ఎజెండా 2: ఏపీ- తెలంగాణ మధ్య విద్యుత్ వినియోగ సమస్యపై పరిష్కారం
- ఎజెండా 3: పన్ను అంశాలపై తలెత్తిన వివాదాల పరిష్కారం
- ఎజెండా 4: రెండు రాష్టాలకు సంబంధించిన బ్యాంకులో ఉన్న నగదు, డిపాజిట్లు
- ఎజెండా 5: ఏపీఎస్‌సీఎస్‌సీఎల్, టీఎస్‌సీఎస్‌సీఎల్ మధ్యనగదు ఖాతాల విభజన

న్యూఢిల్లీ: ఏపీ, తెలంగాణ మధ్య పరిష్కారం కాని విభజన సమస్యలపై కేంద్రం నిర్వహించనున్న భేటీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. సమావేశంలో చర్చించే ప్రధాన అజెండా నుంచి ఏపీ ప్రత్యేక హెూదా అంశాన్ని కేంద్ర హెూంశాఖ తాజాగా తొలగించింది. అజెండాలో మార్పులు చేస్తూ తాజాగా మరో సర్క్యులర్ జారీ చేసింది. రాజకీయంగా చర్చనీయాంశమైన ప్రత్యేక హెూదాను అజెండా నుంచి తొలగిస్తున్నట్లు కేంద్ర హెూంశాఖ తెలిపింది.

త్రిసభ్య కమిటీలో చర్చించాల్సిన 9 అంశాల నుంచి అయిదు అంశాలకే పరిమితం చేసింది. తొలుత ప్రత్యేక హెూదా, వెనకబడిన జిల్లాలకు నిధులు సహా తొమ్మిది అంశాలను అజెండాలో పేర్కొన్న కేంద్ర హెూంశాఖ.. ఆ తర్వాత ప్రత్యేక హెూదాను తొలగించింది. ప్రత్యేక హెూదా, పన్ను రాయితీలు, వెనకబడిన జిల్లాలకు నిధులు, వనరుల సర్దుబాటు అంశాలను తొలగిస్తున్నట్లు సర్క్యులర్ జారీ చేసింది.

కాగా తెలుగు రాష్ట్రాలకు సంబంధించి పరిష్కారం కాని విభజన సమస్యలపై కేంద్ర హెూంశాఖ ఈనెల 17న కీలక సమావేశం ఏర్పాటు చేయనున్న విషయం తెలిసిందే. కేంద్ర హెూం శాఖ జాయింట్ సెక్రటరీ నేతృత్వంలో ఏపీ, తెలంగాణ ఉన్నతాధికారులతో త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసింది.

ఈ త్రిసభ్య కమిటీలో ఏపీ నుంచి ఎస్ఎస్ రావత్, తెలంగాణ నుంచి రామకృష్ణా రావు ఉన్నారు.

## కొత్త జిల్లాలపై సూచనల

# పరిశీలనకు కమిటీ

- జిల్లా కలెక్టర్లు, సీసీఎల్ఏ కార్యదర్శి, ప్రణాళిక శాఖ కార్యదర్శితో ఏర్పాటు
- వచ్చిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశాలు
- వాటిపై తుది నిర్ణయం తీసుకోనున్న సీఎస్ కమిటీ



అమరావతి: కొత్త జిల్లాలపై వచ్చే అన్ని రకాల అభ్యంతరాలు, సూచనలను క్షుణ్ణంగా పరిశీలించి, అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటుచేసింది. కొత్తగా మరో 13 జిల్లాల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చిన విషయం తెలిసిందే. వీటిపై అభ్యంతరాలు, సూచనలను జిల్లా కలెక్టర్లకు ఇచ్చేందుకు సర్కారు 30 రోజుల గడువు ఇచ్చింది. ఆయా జిల్లాల్లో కలెక్టర్లు వీటిని స్వీకరిస్తున్నారు.

వాటిపై ఆషామాషీగా నిర్ణయం తీసుకోకుండా పూర్తిగా పరిశీలించాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల అధికారులను ఆదేశించారు. జిల్లాల ఏర్పాటు ప్రజల మనోభావాలతో ముడిపడి ఉండడంతో తమ దృష్టికి వచ్చిన ప్రతి అంశాన్ని పరిశీలించి అవసరమైన సమాచారంతో విస్తృతంగా అధ్యయనం చేశాకే దానిపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఇందుకు ప్రణాళిక శాఖ కార్యదర్శి, సీసీఎల్ఏ కార్యదర్శి, అన్ని జిల్లాల కలెక్టర్లతో ఒక కమిటీని ఏర్పాటుచేశారు. ఇక తాము అందుకున్న విజ్ఞప్తులను కలెక్టర్లు www. drp.ap.gov.in వెబ్ సైట్‌లో ప్రతీరోజూ అప్‌లోడ్ చేయాల్సి వుంటుంది. ఇలా అప్‌లోడ్ చేసే ప్రతి అభ్యంతరం, సూచనను పరిశీలించి దానిపై రిమార్కు రాయాలి. ఆ తర్వాత వాటిని కలెక్టర్లు, రాష్ట్రస్థాయి అధికారుల కమిటీ పరిశీలిస్తుంది. వచ్చిన అభ్యంతరాలు, సలహాలను ఈ కమిటీ పూర్తిగా అధ్యయనం చేసి అది సహేతుకమైనదా? పరిగణలోకి తీసుకోవాలా లేదా? అని నిర్ణయిస్తుంది. ప్రతి అభ్యంతరం, పరిశీలనను స్వీకరించాలా? తిరస్కరించాలో? చెబుతూ ఈ కమిటీ సిఫారసు చేస్తుంది. ఈ ప్రక్రియ పకడ్బం దీగా, శాస్త్రీయంగా ఉండాలని ప్రభుత్వం స్పష్టంచేసింది.

వీరి సిఫార్సుల ఆధారంగా జిల్లాల పునర్వ్యవస్థీకరణపై ఏమైనా మార్పులు, చేర్పులు చేయాల్సి వుంటే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ చివరకు నిర్ణయం తీసుకుంటుంది.

# విశాఖలో 2లక్షల కేజీల గంజాయి దహనం



**గంజాయి సరఫరా నియంత్రణే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రత్యేక చర్యలు**

**డీజీపీ గౌతమ్ సవాంగ్**

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ జిల్లాలో పోలీసులు భారీగా గంజాయిని దహనం చేశారు. ఆపరేషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా

తరువాయి 2లో..

# అమెరికాలో దోపిడి దొంగల కాల్పులు.. విశాఖ యువకుడి దుర్మరణం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అమెరికాలో దోపిడి దొంగల కాల్పులు.. తెలుగు యువకుడి దుర్మరణం అమెరికాలో దోపిడి దొంగలు రెచ్చి పోతున్నారు. పట్టపగలే లూటీలకు ప్రయత్నిస్తున్నారు. తుపాకులు చేతబట్టి కాల్పులకు తెగపడుతున్నాడు. అలబామలోని బిర్మింగ్‌హమ్‌లో ఫిబ్రవరి 11న జరిగిన కాల్పుల్లో ఓ తెలుగు యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. విశాఖపట్నం సిటీకి చెందిన సత్యకృష్ణ చిట్టూరి (27) గతేడాది వివాహం అయ్యింది. భార్య ప్రస్తుతం గర్భవతిగా ఉంది. అయితే అమెరికాలో ఉన్నత విద్య చదవాలనే లక్ష్యంతో గత నెల అప్పు చేసి మరీ

తరువాయి 2లో..

## పి ఎఫ్ ఆర్, మిలాన్-2022 కార్యక్రమాలను

# విజయవంతం గావించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. సమీర్ శర్మ**



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : విశాఖపట్నం వేదికగా పి ఎఫ్ ఆర్, మిలాన్-2022 కార్యక్రమాలు ఈ నెలలో నిర్వహించి బడుతున్నాయని వీటిని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎ.సమీర్ శర్మ అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలక్టరు డా.ఎ.మల్లిఖార్జున, ఇతర అధికారులతో కలిసి నగరంలో ఆయన పర్యటించి, ఏర్పాట్లకు జరుగుతున్న పనులు, వాటి పురోగతిని పరిశీలించారు. తదుపరి కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వైస్ అడ్మిరల్ బిస్వజిత్ దాస్ గుప్తా తో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. సమీర్ శర్మ మాట్లాడుతూ పి ఎఫ్ ఆర్, మిలాన్-2022 కార్యక్రమాలకు రాష్ట్రపతి, రాష్ట్ర ముఖ్యమంత్రి, పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు హాజరు కానున్నారని, ఈ కార్యక్రమాలకు జిల్లాను అన్ని విదాలుగా తీర్చిదిద్ది సమాయత్తం గావించాలన్నారు. పి.ఎఫ్.ఆర్. ఈ నెల 21వ తేదీన జరుగుతుందని, మిలాన్-2022 ఈ నెల 25 నుండి వచ్చే నెల 4వ తేది వరకు జరుగుతాయని తెలిపారు. జిల్లాను పర్యాటక, సాంస్కృతికల పరంగా ఆకర్షణీయంగా తయారు చేయాలని ఆదేశించారు. పర్యాటక ప్యాకేజీల వివరాలను తెలియజేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఎకో ఫ్రెండ్లీ కార్టూన్స్, ఆర్గానిక్ ఉత్పత్తులు, యోగా, మొదలైన వాటి ప్రాముఖ్యతలు తెలియజేస్తూ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలోని వాతావరణ కాలుష్యాన్ని పరిశీలించి అందుకు అవసరమైన చర్యలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమాలను

తరువాయి 2లో..

## ఉద్యోగాల భర్తీలో కీలక సంస్కరణలు,

# పారదర్శకతకు పెద్దపీట

- ఉత్తరాంధ్ర, రాయలసీమ ద్రోహి చంద్రబాబు
- ఆర్థిక నిర్వాహణలో అతి చెత్త రికార్డ్ చంద్రబాబుది
- మల్టీ నేషనల్ నావికా విన్యాసాలకు విశాఖ వేదిక కావడం రాష్టానికే గర్వకారణం
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పారదర్శకంగా ఉద్యోగ నియామకాలతో పాటు అక్రమాలకు ఏమాత్రం తావులేకుండా పలుకీలక సంస్కరణలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. శనివారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. గ్రూప్-1 మినహా అన్నిపోస్టులకూ ప్రిలిమ్స్, ఇంటర్వ్యూ రద్దు, డిజిటల్ మూల్యాంకనం, ట్యాబ్ ఆధారిత ప్రశ్నపత్రాలు, ఈడబ్ల్యూఎస్ కోటా అమలు తదితర సంస్కరణలు చేపట్టిందని అన్నారు. అమూల్ సంస్థ రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి సహకారం అందిస్తోందని అమూల్ రాకతో రైతులకు లీటరుకు అదనంగా రూ.9 ఆదాయం లభిస్తోందని అన్నారు. మహిళా సాధికారతకు డైనమిక్ సీఎం జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న కృషి బాగుందని అమూల్ మేనేజింగ్ ఆర్ఎస్ సోధి పేర్కొన్నారని చెప్పారు. ప్రతి జిల్లాలో మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్ల

తరువాయి 2లో..



# భూగర్భ మురుగు నీటి నాళాలను శుభ్రపరచండి

**- జివిఎంసి కమిషనర్ డాక్టజి. లక్ష్మీశ**



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : భూగర్భ మురుగునీటి నాళాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 4వ జోన్ 34వ వార్డు పరిధిలోని అంబేద్కర్ కాలనీ, జండా చెట్టు, భూపేష్ నగర్, లక్ష్మి దేవి పేట తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ తోట పద్మావతితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భూగర్భ మురికి నీరు బయటికి పొంగకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థపై మహిళలతో సమావేశం నిర్వహించి వారికి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. మనోరమ థియేటర్ వద్ద నిర్మిస్తున్న పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. పనులు త్వరితగతిన పూర్తిచేసి హెల్త్ సెంటర్ ను అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇపిడిసిఎల్ వారు భూగర్భ విద్యుత్ పనుల కొరకు తవ్విన గోతుల వలన భూగర్భ మురికి నీరు బయటకు వస్తుందని, త్రాగునీటి పైపులైను పగిలి నీరు కలుషితం అవుతుందని, వాటి మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీ నిర్వహించి స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో మొదటి ర్యాంకే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా చూడాలని, యూజర్ చార్జీలు వసూలును వేగవంతం చేయాలని ఆదేశించారు.

కాలువలపై మూతలు శిథిలావస్థలో ఉన్నందున వాటిని నూతనంగా నిర్మించి కాలువలపై ఏర్పాటు చేయుటకు అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. మనోరమ థియేటర్ వద్ద ఉన్న కళ్యాణమండపం శిథిలావస్థలో ఉన్నందున దాన్ని తొలగించి నూతనంగా కళ్యాణ మండపం నిర్మించాలని, వార్డులో రోడ్లు, కాలువలు, డ్రైన్లు శిథిలావస్థలో ఉన్న వాటిని నూతనంగా నిర్మించాలని, భూపేష్ నగర్లో పాముల బెడద అధికంగా ఉన్నందున ఆ ప్రాంతంలో ప్రహరీ గోడ నిర్మించాలని స్థానిక కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ తెలిపిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి.శాస్త్రి, జోనల్ కమిషనర్ బి.వి.రమణ, కార్యనిర్వాహక ఇంజనీరు రత్నాల రాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు వీరయ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




## దారమఠం ఉత్సవమూర్తుల ఊరేగింపు



గొలుగొండ (విజయభాను న్యూస్) : భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా ధారమఠం శ్రీఉమాధార మల్లేశ్వరస్వామి వారి ఉత్సవ మూర్తుల ఊరేంగిపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళలు భారీగా గ్రామాల వెంట స్వాగతం పలుకుతున్నారు. దారి పొడువునా స్వామి వారి దర్శనం కోసం వేచి ఉన్నారు. స్వామివారి ఊరేగింపుకు మహి ళలు రోడ్లు తడుపుతూ అశీర్వదాలు అందిస్తున్నారు. సత్యనారాయణ, ల్లు సత్యనారాయణ, నిద్ర అప్పలనాయుడు, గంగునాయుడు పాల్గొన్నారు.

## అర్చకుల కుమార్తె చదువుకు ఆర్థిక సహాయం



మాడుగుల (విజయ భాను న్యూస్) : మండలం లో కేజే పురం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకుల కుమార్తె చదువుకు గ్రామానికి చెందిన పరిమి వెంకట్రావు 20వేల రూపాయల నగదును అర్చకులు అందజేశారు ఈ సందర్భంగా వెంకట రావు మాట్లాడుతూ ప్రజలు యువకులు సేవ కార్యక్రమాల్లో ముందుండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాపేట్టి రామకోండల రావు పాల్గొన్నారు.

## కేజే పురంలో ఘనంగా తోడ పెద్దుల మహోత్సవం



వి మాడుగుల ( విజయ భాను న్యూస్) : మండలంలో కేజే పురం గ్రామంలో తోడ పెద్దుల మహోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు వేగి అప్పలనాయుడు కుమారులు గ్రామస్థుల సహకారంతో నిర్వహించారు. 21 తోడ పెద్దిలును గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఈ తొడ పెద్దులను చూడడానికి సూదీర గ్రామాలకు చెందిన ప్రజలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమారాధన భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ వేడుకల్లో చోడవరం మాడుగుల ఎమ్మెల్యే లు కరణం ధర్మశ్రీ బూడి ముత్యాలనాయుడు, టిడిపి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పివిజికుమార్, నియోజవర్గటిడిపి నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతం లో కోవిడ్ టీకాపై వలంటీర్లు సర్వే




ములగాడ : (విజయభాను న్యూస్) : సెయింట్ ఆన్స్ డిగ్రీ కాలేజీ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కోవిడ్ టీకా పై పారిశ్రామిక ప్రాంతం లో వలంటీర్లు శనివారం సర్వే నిర్వహించారు. పదమూడు సంవత్సరాలలోపు పిల్లలకు టీకా వెయ్యలేదనీ, 30% ప్రజలు రెండవ డోసు వేయించుకోలేదనీ సర్వే లో వెల్లడైంది. వలంటీర్లు టీకాపై ప్రజల్లో వున్న అపోహలను తొలగించారు.వారు టీకా వేయించుకొనెలా ప్రజలను సిద్ధం చేసారు. టీకా వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, కోవిడ్ వ్యాప్తి తగ్గుతుందని వలంటీర్లు ప్రచారం చేసారు.వీరిని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి , సర్వే టీం ఇన్చార్జి మరియు సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయ దేవి అభినందించారు.

## తామరంలో కొండగెడ్డ ఆక్రమణలపై సర్వే

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : కొండగెడ్డ ఆక్రమణలపై మాకవరపాలెంలో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. గెడ్డ గట్టును కొందరు వ్యక్తులు ఆక్రమించి, మట్టితో కప్పివేయడాన్ని గుర్తించారు. అలాగే పలువురు చెత్తాచెదారాన్ని పారవేయడాన్ని చూశారు. దీనిపై తహశీల్దార్ రాణీఅమ్మాజి మాట్లాడుతూ ఈ గెడ్డ వద్ద చెత్త వేయకుండా చూడాలని ఇప్పటికే కార్యదర్శికి సూచిం చామని చెప్పారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటా మన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మాకవరపాలెం (విజయభాను న్యూస్) :మండలంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పాపయ్యపాలెంకు చెందిన యర్రా గంగాధర్ అనే యువకుడు చంద్రయ్యపాలెం నుంచి బైక్పై పాపయ్యపాలెంకు వస్తున్న సమయంలో కర్రల లోడుతో జి.గంగ వరం తూనిక కాటాకు వెళుతున్న ట్రాక్టర్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గంగాధర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు దర్యాప్తు చేస్తున్నారు.

## అమెరికాలో దోపిడి దొంగల కాల్పులు.. విశాఖ యువకుడి దుర్మరణం

అమెరికా చేరుకున్నాడు. అలబామ రాష్ట్రంలోని బిర్మింగ్హామ్లో ఓ క్రౌన్ సర్వీస్ స్టేషన్ అనే స్టోర్లో క్లర్క్గా పార్ట్టైం జాబ్ చేస్తున్నాడు. ఫిబ్రవరి 11న సత్యకృష్ణ పని చేస్తున్న స్టోర్లో దోపిడికి దొంగలు యత్నించారు. ఆయుధాలు చేతబట్టి స్టోర్లోకి చొరబడ్డారు. అరడుగుల పొడవుతో నల్లని స్వెట్షర్ట్ ధరించిన దుండగుడు కాల్పులు జరిపాడు. బుల్లెట్లు నేరుగా తాకడంతో సత్యకృష్ణ అక్కడిక్కడే మరణించాడు. సత్యకృష్ణ మృతదేహాన్ని పోస్ట్మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు పోలీసులు. సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా నిందితుడి ఫోటోలు రిలీజ్ చేశారు. కాల్పులు జరిపి సత్యకృష్ణ చావుకి కారణమైన దుండగుడి ఆచూకీ తెలిస్తే తెల్లడేగా కౌంటీ పోలీసులకు తెలపాలంటూ కోరారు.

మొదటి పేజీ తరువాయి

### పి ఎఫ్ ఆర్, మిలాన్-2022 కార్యక్రమాలను

# విజయవంతం గావించాలి



దృష్టిలో ఉంచుకొని హెూటళ్లను సంసిద్ధం గావించాలన్నారు. మంచి ఆంధ్రా వంటకాలు సిద్ధం గావించాలని తెలిపారు. రాష్ట్రంలో ప్రాచుర్యం కలిగిన ఖద్దర్ వస్త్రాలకు సంబంధించిన స్టాల్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ తూర్పు నావికా దళ వైస్ ఆడ్మిరల్ బిశ్వజిత్ దాస్ గుప్తా మాట్లాడుతూ పిఎఫ్ఆర్, మిలాన్-2022 కార్యక్రమాలు సందర్భంగా ఏర్పాట్లను వివరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున పిఎఫ్ఆర్, మిలాన్-2022 కార్యక్రమాలను పురస్కరించుకొని జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సుందరీకరణ, రహదారులు, వంతెనలకు చేపడుతున్న మరమ్మతులు, పరిశుభ్రతా చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఎఫ్ఆర్, మిలాన్-2022 కార్యక్రమాల నేపధ్యంలో జిల్లాలోని పలు ఫ్లై ఓవర్ బ్రిడ్జిలకు అవసరమైన మరమ్మత్తులు, పెయింటింగ్ చేయించడం జరుగుతోందన్నారు. రోడ్లకు ఇరువైపుల బ్యారికేడ్లను శుభ్రం చేయడం జరుగుతోందని చెప్పారు. జాతీయ రహదారిలోని పలు ప్రాంతాలలో అవసరమైన మరమ్మతులు చేపట్టడం, ఫుడ్ పాత్ లకు, టైల్స్ ఫిక్సింగ్, సింధియా జంక్షన్ నుండి ఐ.ఎన్.హెచ్.ఎస్. కళ్యాణి హాస్పిటల్ వరకు రోడ్లు మరమ్మత్తులు జివియంసితో నగరం సుందరీకరణ, పలు పార్క్ లు , మ్యూజియంలు, స్టాట్యూలు, తదితరమైన వాటిని అందంగా తీర్చిదిద్దడం, నావల్ కోస్టల్ బ్యాటరీ జంక్షన్ నుండి పార్క్ హెూటల్ వరకు మరమ్మత్తులు, లైటింగ్ ఏర్పాట్లు, ఆకర్షణీయంగా ఉద్యానవన శాఖ ఏర్పాట్లు, కురుసుర సబ్ మెరైన్ మ్యూజియం, టియు-142 ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియంలను మరింత ఆకర్షణీయంగా తయారు గావించడం జరుగుతుందన్నారు. కైలాసగిరి, విఎంఆర్డిఎ పార్క్(బీచ్), డా. వై.యస్.ఆర్. సెంట్రల్ పార్క్, తొట్లకొండ, మొదలగు వాటిలో పలు పనులు చేపట్టి ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరుగుతోందని చెప్పారు. పర్యాటక ప్రాంతాలన్నింటికి లైజన్ అధికారులను నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల నేపథ్యంలో సముద్రంలో చేపల వేటను నిలిపివేయడం జరిగిందన్నారు. హై క్వాలిటీ ఆడియో ఏర్పాట్లను , స్క్రీన్ లను ఏర్పాటు చేసి లైవ్ టెలికాస్టింగ్ చేయడం జరుగుతుందని చెప్పారు.

నగర పోలీసు కమీషనర్ మనీష్ కుమార్ సిన్హా మాట్లాడుతూ జిల్లాలో పోలీసు సంసిద్ధత ఏర్పాట్లను వివరించారు. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, కాన్వాయ్, సెక్యూరిటీ ఏర్పాట్లు, కమ్యూనికేషన్ వంటి ఏర్పాట్ల గూర్చి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, పోర్టు ట్రస్ట్ వైస్ చైర్మన్ దుర్గేస్ కుమార్ దుబే, జివిఎంసి కమిషనర్ లక్ష్మీశ, విఎంఆర్డిఎ కమీషనర్ వెంకట రమణారెడ్డి, పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్, పలువురు అధికారులు, నేవీ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## విశాఖలో 2లక్షల కేజీల గంజాయి దహనం



ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో తరలిస్తుండగా పట్టుబడిన 2లక్షల కిలోల గంజాయిని తగలబెట్టారు. విశాఖ జిల్లా అనకాపల్లి మండలం కోడూరు గ్రామంలోని ఏపీ పోలీస్శాఖ ఆధ్వర్యంలో నార్కోటిక్స్ ఇంటెలిజెన్స్, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో సీజ్ చేసిన రూ.కోట్ల విలువ చేసే ఈ పొడి గంజాయిని డీజీపీ గౌతమ్ సవాంగ్ చేతుల మీదుగా దహనం చేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. గంజాయి సరఫరా నియంత్రణే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దేశంలోనే ఇంత పెద్ద మొత్తంలో ఎన్నడూ గంజాయిని ధ్వంసం చేయలేదన్నారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగుకి మావోయిస్టుల ప్రాబల్యం ఉందన్నారు. గిరిజనుల్లో మార్పు వచ్చిందని గంజాయి సాగు, రవాణా వల్ల జరుగుతున్న నష్టాన్ని గుర్తించి దీనికి దూరంగా ఉంటున్నారన్నారు. ఏజెన్సీలో గంజాయి సాగును అరికట్టేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డీజీపీ వెల్లడించారు. ప్రత్యామ్నాయ పంటలపై గిరిజనులకు అవగాహన కల్పించి ఆయా పంటలు వేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఒడిశాలోని పలు ప్రాంతాల్లో గంజాయి సాగు ఎక్కువగా ఉంటుందని విశాఖ మీదుగా రవాణా ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. దీన్ని అరికట్టేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గంజాయి సాగు విడిచిపెట్టిన గిరిజనులకు నగదు బహుమతి అందజేశారు.

**మంత్రి వ్యాఖ్యలపై విచారణ సా..గుతోంది!**

విశాఖ శారదాపీఠం వద్ద పోలీసులను మంత్రి సీదిరి అప్పలరాజు అసభ్య పదజాలంతో దూషించిన ఘటనపై డీజీపీ ముక్తసరిగా స్పందించారు. మంత్రి వ్యవహారంపై విలేకర్లు ప్రశ్నించగా.. పోలీసులపై ఆయన చేసిన వ్యాఖ్యలపై విచారణ జరుగుతోందని బదులిచ్చారు.

## ఉద్యోగాల భర్తీలో కీలక సంస్కరణలు, పారదర్శకతకు పెద్దపీట

ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నారని, త్వరలో విశాఖ, విజయవాడ, మదనపల్లిలో ప్రారంభం కనున్నాయని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని అప్పట్లో కేంద్రం ప్రకటించిందని,రూ.24,350 కోట్లు ఇవ్వాలని అధికారులు నివేదిక సమర్పించారని తెలిపారు. జిల్లాకు ఏడాదికి కేవలం రూ.50 కోట్లు ఇస్తామంటే చంద్రబాబు అంగీకరించారని, ఆ నిధులను కూడా పక్కదారి పట్టించి తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. అప్పుల గురించి బాబు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని. ఆర్థిక నిర్వహణలో అతి చెత్త రికార్డు సొంతం చేసుకున్న చంద్రబాబు, తాను వదిలి వెళ్లిన బకాయిలు ఎంతో గుర్తుచేసుకో వాలని అన్నారు. 11% వడ్డీకి తెచ్చిన అప్పులు, రోడ్ల కోసం తీసుకున్న రుణాలను పసుపు-కుంకుమ కోసం ఖర్చుపెట్టింది మీరే కదా అని గుర్తుచేసారు. సుపారీ మీడియా ఏడుపు చూస్తుంటే సినీ ప్రముఖులు సిఎం జగన్ ని కలవడం పచ్చ పార్టీలో పెద్ద కలకలము రేపినట్లుందని,చర్చలకు వెళ్తే ఇన్ని ఆర్తనాదాలు అవసరమా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మల్టీ నేషనల్ నావికా విన్యాసాలు 'మిలన్'కు విశాఖపట్నం ఆతిథ్యమివ్వడం రాష్ట్రానికి గర్వకారణమని, రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ అధ్యక్షతన ఈ విన్యాస కార్యక్రమాలు జరగడం విశాఖపట్నానికి మరింత గర్వకారణమని అన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలను జరుపుకుంటున్న దృష్ట్యా ఇది అత్యంత ముఖ్యమైన కార్యక్రమమని అన్నారు. మీకంటే పెద్ద దొంగలు,మూరులు ఎవరుంటారు పప్పూ అని ఎద్దేవా చేశారు. అశోక్ బాబు దొంగ సర్టిఫికేట్ తో ఉద్యోగం చేస్తున్నాడని ఫిర్యాదులొచ్చినా కాపాడటం మీ తప్పుకాదా అని ప్రశ్నించారు. ఉద్యోగుల సంఘం లీడర్ గా లేపి ప్యాకేజిలిచ్చి, చివరకు ఎమ్మెల్సీని చేసిన ఘనత మీదేకదా అని అన్నారు. నారా వారి సి.ఆర్.పి.సి లో రాత్రిపూట అరెస్టులు చేయొద్దని ఏమైనా ఉందా అని ప్రశ్నించారు.

# చినగొల్లలపాలెంకి మహర్ధశ

## రూ.5లక్షల నిధులతో కాలువ పనులు



సబ్బవరం (విజయభాను న్యూస్) : మండల కేంద్రంలో మేజర్ పంచాయతీ లో భాగమైన చినగొల్లలపాలెం కి మహర్ధశ పట్టింది 5లక్షల పంచాయతీ నిధులతో శనివారం సర్పంచ్ దెడ్డెం ప్రసాద్,వార్డు మెంబరు పల్లా ధనలక్ష్మి,కొటాన రాము,బోకం రామునాయుడు,సబ్బవరపు నారాయణమూర్తి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా పల్లా వరలక్ష్మి పల్లా కృష్ణ మాట్లాడుతూ ఎంతోకాలంగా గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ బాగోలేదని దీనిని అందరి ఆమోదంతో చిన గొల్లలపాలెంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని ఉద్దేశంతో కాలువ పనులు ముందుగా మొదలుపెట్టామన్నారు వర్షం పడితే చాలు రోడ్లు ముడుకుల లోతు నీరు ఉండేదని కాలువ పనులు పూర్తయితే ఈ సమస్యకు పరిష్కారం అయ్యినట్లేనన్నారు గ్రామం కూడా పరిశుభ్రంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండల సముద్రం,మండల లక్ష్మణ్,%వీూజ% బైలపూడి దేముడు,పల్లా తాతారావు,రోమాల శేఖర్,గొంప నాయుడు,గొంప దేముడు,%ు%. శేఖర్ వార్డు మెంబర్స్, %వీూజ% లు తదితరులు పాల్గొన్నారు.

# వీధిలైట్లు వెలగక...ప్రజలు ఇబ్బందులు

## దేశపాత్రునిపాలెం వీది దీపాలు కష్టాలు తీరేదిఎప్పుడు

## విజయభాను ప్రతినిధితో కాసు అంజిరెడ్డి

పరవాడ (విజయభాను న్యూస్) : జీవిఎంసి 79వ వార్డులో గల దేశపాత్రునిపాలెం, సాయినగర్ కోలనీ, అశోక్ నగర్ లో వీదీలైట్లు వెలగక ప్రజలు ఇబ్బందులుపడతున్నారు అని దేశపాత్రునిపాలెం వైసిపీ ఇంచార్జి కాసు అంజిరెడ్డి తెలిపారు.రాత్రీవేళల్లో వీది దీపాలు వెలగక ప్రజలు అందరూ అందకారంలో బ్రతుకుతున్నారు అని అంజిరెడ్డి అవేదన వ్యక్తం చేసారు. మున్సిపాలిటీలు కన్న గ్రామ పంచాయితీలు మెరుగు అన్న హుందాగా పనిచేస్తున్నాయి అని కొనియాడారు.వీదిలైట్లు వెలగక కుక్కలబెడద ఎక్కువుగా ఉందనీ అన్నారు.పేరు గొప్ప ఊరు దిబ్బ అనే చందాగా దేశపాత్రునిపాలెం తయారు అయ్యిందనీ అన్నారు.



అదికార్లుకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పలితం శూన్యమనీ ద్వజమెత్తారు. కొన్ని చోట్ల అయితే పగలే వెన్నలగా తయారు అయ్యిందనీ అన్నారు. ఇటీవలే జరిగిన ఒక రివ్యూ మీటింగ్ లో వీది దీపాలు మీద అదికారులు దృష్టిపెట్టాలానీ స్వయంగా స్దానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ అదేశాలు జారీ చేసారు.అయిన అదికారులు మాత్రం నిమ్మికునీరెత్తీనట్లు వ్యవహరిస్తున్నారు అని అవేదన వ్యక్తంచేసారు. ఇప్పటికైనా జి వి ఎం సి అదికారులు స్పందంచి వీదిలైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలానీ వైసిపి ఇంచార్జి కాసు అంజిరెడ్డీ కోరారు.

# ముస్లిం ఈద్ -గా స్థలం పై పరిష్కారం చూపండి



కంచరపాలెం (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 53 వ వార్డు పరిధి మర్రిపాలెం ముస్లిం ఈద్ -గా (ప్రార్థన స్థలం ) పై శాస్వత పరిష్కరం చూపాలని వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ రహదారుల , భవనాల కార్పొరేషన్ చైర్మన్ కనుమూరి సుబ్బరాజు ని కోరారు .

ఈమేరకు విశాఖలో సాలూరు ఎమ్మెల్యే రాజన్న దొర ,రహదారుల , భవనాల కార్పొరేషన్ చైర్మన్ కనుమూరి సుబ్బరాజు ని కలిసిన వైసీపీ రాష్ట్ర మైనారిటీ నాయకులు ఫారూఖీ , కార్పొరేటర్ బర్కత్ అలీ వారిని జీవీఎంసీ 53 వ వైసీపీ వార్డు కార్యాలయానికి ఆహ్వానించారు .మర్రిపాలెం ప్రధాన రహదారి బి.ఆర్ .టి.ఎస్ రహదారి ఆధునికరణలో ముస్లిం ఈద్ -గా (ప్రార్థన స్థలం ) కోల్పోయామని కార్పొరేటర్ బర్కత్ అలీ వివరించారు . సమీపంలో ఆర్ .అండ్.బి శాఖ కు చెందిన కాలి స్థలం ఈద్ -గా కు కేటాయించాలని విజ్ఞప్తి చేసారు . విషయాన్ని సంబందిత మంత్రి , రజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్తామని కార్పొరేషన్ చైర్మన్ కనుమూరి సుబ్బరాజు పెర్కొన్నారు . అనంతరం హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ చందనోత్సవ వేడుకల్లో పాల్గొన్న సాలూరు ఎమ్మెల్యే రాజన్న దొర , రహదారుల , భవనాల కార్పొరేషన్ చైర్మన్ కనుమూరి సుబ్బరాజు ఛాదర్ ( పవిత్ర వస్త్రం ) ను దర్శించుకున్నారు .అంతకుముందు కార్యాలయానికి విచ్చేసిన వారికి ఫారూఖీ, బర్కత్ అలీ శాలువతో సత్కరించి పుష్ప గుచ్చాలు అందజేసారు . ముస్లిం ఈద్ -గా స్థలం పై పరిష్కారం చూపాలని కోరుతూ వినతి పత్రం అందజేసారు .కార్యక్రమంలో వైసీపి నగర సహాయక కార్యదర్శి నాజిమ్ అబ్బాస్ , నజీర్ , గౌస్ తదితరులు పాల్గొన్నారు .

# వీఆర్ఏలకు న్యాయం చేయాలి

అరకులోయ (విజయభాను న్యూస్) : ఆర్ఎల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అరకులోయ తహసీల్దారు కార్యాలయం ఎదురుగా విఆర్.ఏ లు రిలే నిరాహారదీక్షలు రెండవ రోజు కొనసాగుతుంది.ఈ సందర్భంగా విఆర్.ఏలు సంఘం మండల కార్యదర్శి బి కొండు మాట్లాడుతూ విఆర్ఎలకు 21 వేలు వేతనం చెల్లించి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.ఇచ్చిన డిఏ రికవరీ ఉత్తర్వులు ఉపసంహరించాలని,డిఏతో కూడిన వేతనం చెల్లించాలని, నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ విఆర్ఎలుగా నియమించి ఆకుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్క విఆర్ఏకు విఆర్వో ,వాచ్మెన్, ఆడిటర్ పదోన్నతి కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను విఆర్ఎలకు వర్తింప చేయాలని, 65 సంవత్సరాలు దాటి చనిపోయిన విఆర్ఎల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏ కార్యవర్గ సభ్యులు నారాజి అప్పారావు, వీఆర్ఏలు ఎస్.గుండు, కె .గోపన్న, కె. మొత్తి, కె.సరోజిని, తిమోతి, పైడితల్లి, రుక్మిణి,బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు




# శ్రీ ఎరుకమాంబ అమ్మవారి దేవస్థానం నందు భీష్మ ఏకాదశి సందర్భంగా

# ఘనంగా హరిహరనామ సంకీర్తన

అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : దొండపర్తి, శ్రీ ఎరుకమాంబ అమ్మవారి దేవస్థానం నందు భీష్మ ఏకాదశి సందర్భంగా హరిహరనామ సంకీర్తన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంకి విచ్చేసిన 27, 42వ వార్డ్ కార్పొరేటర్లు గొలగాని వీరారావు బుజ్జి, ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తమ తోడ్పాటు ఎప్పుడు ఉంటుంది అని పార్టీలకు అతీతంగా స్థానికులుని కలుపుకుని ఉత్స వాలలో ఎటువంటి అవాంతరాలు లేకుండా ఘనంగా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డ్ టీడీపీ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, మజ్జి వెంకట సత్యనారాయణ, అల్లూరి నాగేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# వాలీబాల్ టోర్నమెంట్

భీమునిపట్నం(విజయభాను న్యూస్) : : కలిగొట్ల శ్రీదేవి జయంతి సందర్భ ముగా, కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడారంగంలో యువతను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో భీమునిపట్నం పట్టణ పరిధి "వాలీ బాల్ టోర్నమెంట్" నిర్వహిం చారు. టోర్నమెంట్లో విన్నర్స్ కు 10000/-రూ. రన్నర్స్ కు 5000/- రూ. మరియు కన్సోలాషన్ బహుమతులు భీమిలి సి ఐ వెంకటరమణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ కలిగొట్ల శ్రీరామ్, కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి,కలిగొట్ల వెంకట భానోజీరావు, కలిగొట్ల శ్రీనివాస రావు, మరియు ఇతర ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# అసాంఘిక కార్యకలాపాలు పట్ల గస్తి నిర్వహించాలి

మాధవధార (విజయభాను న్యూస్) : గ్రేటర్ విశాఖ 50వ వార్డ్ మురళీనగర్, మాధవధార ప్రాంతాలలో జరుగుతున్న చిల్లర దొంగతనాలు,అసాంఘిక కార్యకలాపాలు పట్ల గస్తి నిర్వహించాలని మురళి నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం నాడు స్థానిక కంచరపాలెం పోలీస్ స్టేషన్ లో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇటీవల కాలంలో గత నెల రోజులులో సుమారు చుట్టుపక్కల ప్రాంతాల్లో 4 చిల్లర దొంగతనాలు జరిగాయని, ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో దొంగతనాలకు పాల్పడి ఐరన్ పైపులు,సామాన్లు తీసుకెళ్లడం జరిగిందని, అదేవిధంగా నివాస ప్రాంతాల్లో ఉన్నటువంటి ఇద్దరు ఇళ్ళలో పైపులు కుర్చీలు చొప్పులును,పెట్రోలు దొంగతనాలు జరిగాయని,యువత బైక్ లపై వచ్చి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని కావున మురళీనగర్, మాధవధార చుట్టుపక్కల ప్రాంతాలలో గస్తి ముమ్మరించాలని రెసిడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఐ కృష్ణారావు,రుదర్ ఫార్డ్,సుదర్శన్ లను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వినతిపై సానుకూలంగా స్పందించి గస్తి నిర్వహిస్తామని ఆయన అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిబట్ల రామకృష్ణ, అల్లు ప్రసాద్,కృష్ణారెడ్డి, సత్యనాధం,నారాయణ రెడ్డి, భాను ప్రకాష్, మాన్యంపూరి శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

## బహుమతులు అందజేసిన ఎంపీ మాధవి



కొయ్యూరు (విజయభాను న్యూస్) : నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్, అల్లూరి యువజన యూత్ ఆధ్వర్యంలో జరిగిన షటిల్ టోర్నమెంట్ శనివారంతో ముగిసాయి. విజేతలకు అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి ముఖ్య అతిథిగా హాజరై నగదు, షీల్డ్లను అందజేసి అభినందిం చారు. టోర్నమెంట్ స్పాన్సర్లుగా నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ మొదటి బహుమతి రూ.10వేలు, రెండవ బహుమతి రూ.5వేలు స్పాన్సర్గా శరభన్నపాలెం గ్రామ సర్పంచ్ కిముడు సత్యనారాయణ వ్యవహరించారు. టోర్నిలో పాల్గని మెరుగైన ప్రదర్శన కనబరిచి మొదటి బహుమతి సాయి పవన్, చందు, రెండవ బహుమతి అశోక్, సంతోష్ గెలుపొందారు. ఈ సందర్భంగా ఎంపి మాధవి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస అవ్వకుండా, క్రీడల్లో రాణించాలని ఆదివాసీ యువతకు పిలుపునిచ్చారు. శివ ప్రసాద్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించిన శరభన్నపాలెం అల్లూరి యూత్ సభ్యులైన అశోక్ అండ్ టీమ్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కిముడు సత్యనారాయణ, ఇరవాడ రాజేశ్వరి, ఎంపిటిసిలు లోకుల సోమగాంధీ, ఇరవాడ సత్యవేణి, యువ నేత మహేశ్ బాబు, కొఠారి సోమయ్య, వైస్ సర్పంచ్ సంపారి త్రిమూర్తులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## 33కిలోల గంజాయి పట్టివేత

గొలుగొండ (విజయభాను న్యూస్): ఏజెన్సీ నుంచి మైదాన ప్రాంతానికి కారులో తరలిస్తున్న 33 కేజీల గంజాయిని పట్టుకున్నామని గొలుగొండ ఎస్సై ధనుంజయనాయుడు తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు డౌనూరు చెక్పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపడుతుండగా గుర్తించినట్లు చెప్పారు. జి.మాడుగులకు చెందిన కూడా డానియల్, కిముడు రవి, జగ్గం గోపాల్లను అరెస్టు చేశామన్నారు.

# విజయభాను సంపాదకీయం

## పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు

భారతీయత అంటే భిన్న సంస్కృతుల, తాత్త్విక ధారల సమ్మేళనం, సహజీవనం అనేది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రబోధం. 'మహాయాన సంప్రదాయాలలో విగ్రహారాధన, అవతారతత్వం, పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు చోటుచేసుకున్నవి. ఆదిశంకరుల గురువైన గౌడపాదాచార్యులు బౌద్ధ సంప్రదాయంచే ప్రభావితులైనట్లుగా చెప్పబడుట సువిదితాంశమే. ఆయన బుద్ధుడిని హైందవావతారంగా గుర్తించి ప్రస్తుతించారు... బౌద్ధ, జైన, హిందూ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చిరకాల సహజీవనం జరిపి ఎన్నెన్నో ఆదానప్రదానాలకు లోనైనవి.. ఆదిశంకరుల అనంతర కాలంలో బౌద్ధ జైనమతాలు రక్తపాత రహితంగా హిందూమత సంప్రదాయాలతో సమరసమైపోవడం కూడా ఒక అద్భుతావహ అనుభవము. అలాగే ఇస్లాం, క్రీస్తు, పారశీక మతాలు భారతీయతను సంతరించుకున్నవి... భాషా, ప్రాంత, మతమూలకమైన భావ వైవిధ్యాన్ని సమన్వయపరచి జాతీయ సమైక్యతలో వినియోగపడే దిశలో వాటిని మలుచుకునే ప్రక్రియ ఈ దేశానికి అనాది నుండి అలవడిందే' అని పీవీ వివరించారు. 'అనేక చారిత్రకాంశాలపై భిన్నాభిప్రాయాలున్నాయి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు... సింధులోయకు చెందే హరప్పా మొహంజదారో సంస్కృతి ద్రావిడులకు చెందినదా, ఆర్యులదా అంటూ వాదవివాదాలిప్పటికీ కొనసాగుతున్నవి' అని వివరిస్తూ- భారతీయ ప్రాచీనాంశాలపై విస్తృత పరిశోధనలు జరగాలని పీవీ సూచించారు.

మానస సరోవర యాత్ర తొలి బృందంలో పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్‌రావు కూడా ఉన్నారు. ఈ పర్యటన అనంతరం ఆయన రాసిన 'కైలాస దర్శనం' పుస్తకానికి పీవీ రాసిన ముందు మాట.. కైలాస మానస సరోవర యాత్రను గురించిన ఈ గ్రంథంలో భారతీయ ప్రాచీన సంస్కృతికి చెందిన కొన్ని ముఖ్యాంశాల వివరణకు పూనుకొనడం జరిగింది. హిమాలయ మేరు పర్వతాలు, గంగా, యమునా, సింధూ నదులు, హిందూ దేవీ దేవతా గాథలకు చెందే పలు ప్రదేశాలు, అనేక ఋషుల ఆశ్రమ కేంద్రాలు, హిమాచల పరిసరాలలోని ఎన్నో పవిత్ర స్థలాలు పేర్కొనబడ్డాయి. వైదిక సంస్కృతి, జైన, బౌద్ధ సంస్కృతి, పౌరాణిక సంస్కృతి అనే మూడు శాఖలు కూడా భారతదేశానికి చెందినవే. ఈ మూడు సంస్కృతులు కూడా విశ్వవ్యాప్తంగా ప్రభావం వేసినవి. మానవ నాగరికతా వ్యాప్తికి అసాధారణ పాత్ర వహించినవి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు. ఈ సుదీర్ఘ వివాదంపై ఇతోధిక పరిశోధన కావలసి వుంది.

గత రెండు శతాబ్దాలలో పాశ్చాత్య విద్వాంసుల ఆధిక్యత మన విజ్ఞాన విద్యారంగాలలో విరివిగా కొనసాగినది. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతూనే ఉంది. విదేశీ పరిపాలనలో, సంస్కృతీ విజ్ఞానరంగాలలో కొన్ని నియంతృత్వ ధోరణులు అమలైనవి. దివ్య జ్ఞాన సమాజానికి చెందిన మేడం బ్లావైట్స్కీ, అనీ బిసెంటు, మిస్టర్ జడ్జిలాంటి వారు తమకు విశ్వాంతరాళాల నుంచి కుతుమి, మోర్యాయనే (బౌద్ధ) దివ్యాత్మల నుంచి దివ్య సందేశాలు వస్తుంటాయని చెపితే, నిజమే కాబోలుననుకొని విశ్వసించినవారు అనేకులున్నారు. తుదకు అదంతా బూటకమని కీ.శే.జిడ్డు కృష్ణమూర్తిగారు ఖండించిన విషయం సువిదితాంశమే. బ్రిటీషు హయాంలో ఇలాంటి ఉదంతాలు అనేకం జరిగినవి.

## విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కె కె రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్): ఈరోజు నియోజకవర్గ కార్యాలయంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులతో నియోజకవర్గ ఇన్చార్జ్, నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సచివాలయ వ్యవస్థ పనితీరు, రోడ్లు, కాలువలు తదితర అంశాలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,స్టాండింగ్ కమిటీ మెంబర్ కె.వి.యన్ శశికళ, కార్పొరేటర్లు కఠారి అనిల్ కుమార్ రాజు, పద్మారెడ్డి, గోవింద్, లీలావతి&శ్రీనివాస్, కామేశ్వరి, వెంకటరమణ, రజిని,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు పైడి రమణ,నీలి రవి,కె.పి రత్నాకర్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 47వవార్డ్ లో గల పలు దేవాలయాల వార్షికోత్సవాలలో పాల్గొన్న చొక్కాకుల



తాటిచెట్లపాలెం (విజయభాను న్యూస్): గ్రేటర్ విశాఖ 47 వ వార్డు రాంజీ ఎస్టేటు లో కొలివై ఉన్న శ్రీశ్రీశ్రీ నూకలమ్మవారి 9 వ వార్షికోత్సవం సందర్బంగా శనివారం సబ్బవరం మండల వైస్ ఎంపిపి చొక్కాకుల గోవింద వార్డ్ బూత్ కన్వీనర్ సాయి ఆహ్వానం మేరకు స్తానిక కార్పొరేటర్ కామేశ్వరి తో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిక్కవానిపాలెం ఎన్ హెచ్ - 5 జీవీఎంసీ 47 వార్డ్ లో కొలివై ఉన్న శ్రీశ్రీశ్రీ సంపత్ వినాయక పార్వతీ విశ్వేశ్వర సాయి ఆలయం 22 వ వార్షికోత్సవం సందర్బంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు సబ్బవరం మండల వైస్ ఎంపిపి చొక్కాకుల గోవింద, 47 వార్డు కార్పొరేటర్ కామేశ్వరి తో కలిసి స్వామివారని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కవి సమయం

### భూతల స్వర్గం

వీడొక్కడు- వాడొక్కడు
అతనొక్కడు - ఆమొక్కటి
అల్లాడొక్కడు ఈ పంచ భూతాలతో,
ఒక్కొక్కరించె ఆడించుచున్నాడు
అద్భుత లీలలు ఇంకొక్కడు వాడే;
ఆ, భగవంతుడొక్కడే.
ఏదో పోటు పొడ్సినట్లు ప్రొద్దునే
తయారవుతాడు సూర్యుడొక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ
తన చుట్టూ తాను తిరుగుతూ;
సూర్యుని చుట్టూ తిరుగుతుంది
పిచ్చి తల్లి భూమి ఒక్కటి
దీనికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ ...'వీడొక్కడు'
ఈ చల్లని రేయిలో - నులి వెచ్చని హాయిలే
అంటూ; రాత్రి అయ్యేసరికి సోగ్గాడులా
చక్కని చుక్కలతో రాసలీలలకై;
ఆకాశ పరుపుపై తయారౌతుంటాడు చంద్రుడొక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజు
వీడిలానే భూతలంపై జనులు-జనాభాన్ని
అధికం చేస్తున్నారు.
రాత్రంటూ, లేకుంటే-కాకుంటే;
జనాభా తగ్గుముఖమైయ్యేదేమో!
భూమిని-భూతల స్వర్గం ఎంతగానో చేశాడు
చేస్తునే ఉన్నాడు మనిషి
ఐనా! - కాని ఆ, భగవంతుడు అడ్డు తగులుతున్నాడు
ఆ, స్వర్గ సుఃఖం అనుభవించకుండానే
మద్యంతరములోనే- ఆ, మనిషిని మాయ చేస్తున్నాడు
నన్ను మాయ చేస్తే- నా వారసులెందరో!
పుడుతునే ఉంటారు - నా ఉనికిని పురోగతిని చేస్తారు ...'వీడొక్కడు'
చంద్రుడున్న ఆకాశాన్నే అమావాస్య చీకటి చేస్తాడు
మనిషున్న భూమిని అమావాస్య చీకటి చేయడం
ఓ లెక్క!... ఆ, భగవంతునికి
వానగాడ్నో... గాలి గాడ్నో పంపించి
భూతల స్వర్గాన్ని - బుగ్గిపాటు చేస్తాడు
మా స్వర్గంకు మించే స్వర్గం ఇంకొకటి
ఉండకూడదని ఆ, భగవంతుడు మనిపై;
ఆడే తోళ్లు బొమ్మలాట
తన ఉనికిని- ఆపుకోలేకున్నాడు మనిషి
భూతల స్వర్గం చెయ్యకుండా ఉండేదుకై;
పగలు - రాత్రి
చావూ - పుట్టుకలు
మనిపై ఏర్పర్చాడు ఆ, భగవంతుడు ...'వీడొక్కక్కడు'

... కవితా రచన
యల్.సిద్ధు

## పంచాంగం

మాసం : మాఘ; తిథి: ద్వాదశి సా.6.05; ఆర్ద్ర ఉ.9.15; రా.వ.10.26ల 12.11

ఆదివారం 13-02-2022

a **మేషం** : చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. C **మిథునం** : ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికం e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

## పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కథలు



భారతదేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్థం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకునేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవించాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని

### సంకీర్తన

తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుంది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుండేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

# స్థానిక జిల్లా ఆస్పత్రిలో 100కు పైగా శస్త్ర చికిత్సలు.. మెరుగు పడుతున్న వైద్యం..







పాడేరు:(విజయభాను న్యూస్) : గిరిజన ప్రాంతంలో వైద్యుల ముప్పు ఎక్కువే. తీవ్రమైన అనారోగ్యం సమస్యలతో గిరిజనులు బాధలు పడుతున్నారు. నాణ్యమైన వైద్యం పొందడం అనేది దశాబ్దాల కాలం అవగాహన లోపం వలన వ్యాధులను సకాలంలో గుర్తించలేక పోవడం జిల్లా ఆస్పత్రికి వెళితే విశాఖపట్నం తరలిస్తున్నారని అక్కడ ఎన్ని రోజులు ఉండవలసి వస్తుందోనాని భయం. ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే లక్షల్లో ఫీజులు చెల్లించ లేని ఆర్థిక పరిస్థితులు ఈ నేపథ్యంలో జిల్లా ఆసుపత్రిలో ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చింది. అరుదైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించి గిరిజనుల్లో ప్రభుత్వ ఆస్పత్రులపై వైద్యాధికారులు నమ్మకం పెంచుతున్నారు. గిరిజనుల వైద్య

కష్టాలు తీరుస్తున్నారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మూడవ రోజునే జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున ఏజెన్సీలో పర్యటించి జిల్లా ఆస్పత్రిని సందర్శించారు. గిరిజనులకు అందిస్తున్న వైద్య సేవలు శస్త్రచికిత్సల పై ఆరా తీశారు. జిల్లా ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్లను ఆధునీకరించి శస్త్రచికిత్సలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.

**ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటుకు రూ 40 లక్షలు**

ఆపరేషన్ థియేటర్ లు సిద్ధం చేయడానికి ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆర్ గోపాలకృష్ణ నుంచి రూ 40 లక్షల నిధులు విడుదల చేశారు. జిల్లా ఆస్పత్రికి 20 లక్షలు అరకులోయ ఏరియా ఆస్పత్రికి 15 లక్షలు చింతపల్లి సామాజిక ఆస్పత్రికి 5 లక్షల నిధులు విడుదల చేసి ఆపరేషన్ చేయడానికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చారు. పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఆస్పత్రిలోనూ అరకు వేలి ఏరియా ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్ మల్లికార్జున శాసన సభ్యులు భాగ్యలక్ష్మి,పాల్గుణ చేతుల మీదుగా ఆపరేషన్ థియేటర్లో ప్రారంభించారు.

**జిల్లా ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్సలు :** ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ చొరవతో జిల్లా ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు సమకూర్చారు. జిల్లా ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్సలకు శ్రీకారం చుట్టారు. చింతపల్లి మండలం కితుముల గ్రామానికి చెందిన వి చంద్రకళ మూడేళ్ల నుండి వారికోస్ వెయిన్స్ వ్యాధి పుండుగా మారి దుర్వాసన రావడంతో తీవ్రంగా బాధపడుతూ విశాఖపట్నంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ని సంప్రదించగా రూ రెండు లక్షలు ఖర్చు అవుతుందని చెప్పడంతో వెనుదిరిగి జిల్లా ఆస్పత్రిలో డాక్టర్ రవికిరణ్ ను సంప్రదించారు. జిల్లా ఆస్పత్రిలో జనవరి 22న శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం ఆమె పూర్తిగా కోలుకుని శుక్రవారం స్పందన కార్యక్రమంలో ఐటీడీఏ పీవో ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆరోగ్యశ్రీ ఆసరా ప్రోత్సాహకం మంజూరు చేయాలని కోరారు. పాంగి ముల్తాన్ కి జ్ఞానమ్మకు వెంట్రల్ హెర్నియా ఆపరేషన్ చేసి మెషులు ఏర్పాటు చేశారు. జి జ్ఞాన రావు కు హెర్నియా వరప్రసాద్ కు బొటనవేలు ఆపరేషన్ చేశారు. వీరందరూ ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్ రవి కిరణ్ చెప్పారు. ఇప్పటి వరకూ 100 ఆపరేషన్ చేశామని మరో 20 చేయవలసి ఉందన్నారు. అదేవిధంగా అరకు వేలి ఏరియా ఆస్పత్రిలో 15 శస్త్రచికిత్సలు నిర్వహించారు. జిల్లా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రవికిరణ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆపరేషన్ చేయాలని ఆదేశించారని అలాగే సదుపాయాలు కల్పించారని అన్నారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ చొరవ తీసుకుని అనేస్థీషియ వైద్యులను నియమించారు. మరో 20, ఆపరేషన్ లు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. త్వరలో పూర్తి చేస్తామన్నారు. అయితే ఆరోగ్యశ్రీ సాంకేతిక సమస్యల వలన శస్త్ర చికిత్సలు చేయించుకున్న రోగులకు ఆరోగ్యశ్రీ మంజూరులో జాప్యం జరుగుతుందని ఐటీడీఏ పి ఓ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామన్నారు. పాడేరు జిల్లా ఆస్పత్రిలో వైద్య పరమైన మౌలిక సదుపాయాల కల్పనకు రూ 110,లక్షలు అరకులోయలో ఏరియా ఆసుపత్రికి 90, లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని గిరిజనులకు అన్ని రకాల మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు.

బాధిత మహిళ మాట్లాడుతూ నేను సాధారణ వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నానని ప్రైవేట్ ఆస్పత్రికి వెళితే ఆపరేషన్ కు రెండు లక్షలు అవుతుందని అన్నారు. మూడేళ్లుగా తీవ్రమైన వారికోస్ వెయిన్స్ వ్యాధి పుండుగా మారి దుర్వాసన రావడంతో చాలా బాధలు పడ్డానని డాక్టర్ రవికిరణ్ జిల్లా ఆస్పత్రిలో ఆపరేషన్ చేశారన్నారు. ఇప్పుడు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నడవగలుగుతున్నాని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ స్థానిక ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి చొరవతో ఆధునిక వైద్య సేవలు స్థానిక జిల్లా ఆస్పత్రిలో అందించడంపై గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్వామివారి కల్యాణమండపంలో సామూహిక విష్ణు సహస్రనామార్చన



సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం లో భీష్మ ఏకాదశి సందర్భంగా శనివారం నాడు విష్ణు సహస్రనామ ఆవిర్భావ దినం పురస్కరించుకొని శ్రీ స్వామివారి కళ్యాణ మండపము నందు ఉదయం 7 గంటల నుండి 7:30 నిం : వరకు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణము పటించారుఈ పారాయణము పఠించడం వలన ప్రజలకు కు ఆరోగ్యం సిద్ధించునని ఆలయ స్థానాచార్యులు టిపి రాజ గోపాల్ తెలియజేశారు.

## ఛలో నరసాపురం పోస్టర్ ను విడుదల చేసిన జన సేన నాయకులు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జనసేన పార్టీ భీమిలి మండల కార్యాలయంలో పవన్ కళ్యాణ్ ఈ నెల 20వ తేదీన నరసాపురంలో నిర్వహించబోయే మత్స్యకారుల అభ్యున్నతి సభను జయప్రదం చేయుటకు భీమిలి నాయకులు ఉమ్మిడి. మొగ్గయ్య ,బొడ్డు. రాజు ల ఆధ్వర్యంలో మత్స్యకారుల అభ్యున్నతి సభ - ఛలో నరసాపురం " పోస్టర్ ను విడుదల చేసారు. అనంతరం జనసేన నాయకులు మాట్లాడుతూ భీమిలి తీరంలో నివసిస్తున్న మత్స్యకారులను కలిసి వాళ్ళకి పవన్ కళ్యాణ్ 20న మత్స్యకార అభ్యున్నతి సభకు ఆహ్వానించడం మరియు స్థానిక మత్స్యకారుల సమస్యలను పార్టీ అధిష్టానానికి తెలిపే ప్రయత్నం చేస్తాము అని తెలిపారు.ఈ వారం లో భీమిలి తీరంలో నివసిస్తున్న మత్స్యకారులను కలుస్తాము అని అందులో బాగంగా మొదట అన్నవరం , పెదనాగయ్యపాలెం, భీమిలి,ఉప్పాడ, మంగమారి పేట,తిమ్మాపురంలో మత్స్యకారులను కలిసి ఈ సభను జయప్రదం చేయాలని కోరతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల వార్డుల నాయకులుకె.శ్రీను,ఎన్ .రాజు, ఆర్.సతీష్,టి .శ్రీను,నాగేశ్వర్, సుభాని,మహేష్, చిట్టి,కిరణ్ మరియు జన సైనికులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో విగ్రహం పున:ప్రతిష్ట



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక చిన్న బజార్ స్మిత్ వీధిలో అభయ ఆంజనేయ స్వామి దేవాలయం లో శనివారం శాస్త్రోక్తంగా అభయాంజనేయ స్వామి వారి విగ్రహం పున: ప్రతిష్ట చేసారు. ఎ పి సాధు పరిషత్ ప్రెసిడెంట్ శ్రీనివాస నంద సరస్వతి స్వామి చే ఈ విగ్రహ పునః ప్రతిష్ఠ చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లచ్చు బుగత రామ కృష్ణ , లచ్చుబుగత వాసుదేవరావు, అప్పికొండ.అప్పల నాయుడు బి జె పి నాయకులు కె రామునాయుడు, కె సునీత పాల్గొన్నారు.

## ఘనంగా సత్యదేవుని ప్రాకార సేవ



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో భీష్మ ఏకాదశి శనివారం సందర్భంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీ స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధభరితమైన పుష్పములతో అలంకరించి వెండి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి వేదపండితుల మంత్రోచ్ఛరణ,మంగళ,వాయిద్యాల నడుమ తూర్పు రాజగోపురం చుట్టూ కోవిడ్ నిబంధనలను పాటిస్తూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలు సందర్శించిన డిప్యూటి మేయర్ కటుమూరి సతీష్



కంచరపాలెం,(విజయభాను న్యూస్) : జీవిఎంసి డిప్యూటిమేయర్ కటుమూరి సతీష్ శనివారం పలు ఆలయాలను సందర్శించారు . ఈమేరకు జీవీఎంసీ 47 వ వార్డు పరిధి తిక్కవానిపాలెం. రాంజీ ఎస్టేట్ గ్రామపేద్దలు ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ శ్రీ సంపత వినాయక పార్వతీ విశ్వేశ్వరసాయి ఆలయం 22 వ వార్షికోత్సవ మహెూత్సవం పురష్కరించుకొని శ్రీ నూకంబిక అమ్మవారి 9 వార్షికోత్సవం సందర్భంగా ఆలయలను దర్శించుకోని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో శంఖర్ , చంటి, భరత్, సాయి , రాజు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు .

## అరకు ఎమ్మెల్యే కుమారుడు వినయ్ నిశ్చితార్థానికి హాజరైన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు:(విజయభాను న్యూస్) : అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ ద్వితీయ కుమారుడు వినయ్ నిశ్చితార్థం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం హుకుం పేట మండలం అడ్డుమండ గ్రామంలో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు ఉన్నత అధికారులు పాల్గొని వారిని ఆశీర్వదించారు. స్థానిక శాసన సభ్యురాలు భాగ్యలక్ష్మి డాక్టర్ నర్సింగరావు దంపతులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ నిశ్చితార్థ కార్యక్రమం లో పలువురు ప్రముఖులు జిల్లా చైర్మన్ ,అరకు ఎంపీ ,ట్రైకార్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం కావాలంటే ఐదు కుటుంబాలు ఎనిమిది కిలోమీటర్లు వెళ్ళవలసిందే

**సీతపాడు డి. ఆర్. డిపో నుండి భీంపోలు డిపో లో మార్చండీ**

**అధికారులూ అధికార యంత్రాంగం దోబుచులాట**



అనంతగిరి (విజయభాను న్యూస్) : ప్రభుత్వం ప్రజలు కోసం ఎంతో మంది ని ప్రజలు గురించి పని చేయుటకు సచివాలయం సిబ్బంది ని ఏర్పాటు చేశారు, వివరాలు లోకి వెలితే భీంపోలు గ్రామ నివాసి దోనేరు సన్యాసి బియ్యం కార్డులు ఐదు కుటుంబం లు సీత పాడు డి. ఆర్. డిపోలో పేర్లు ఉన్నాయి ఐదు పేర్లు భీంపోలు డి. ఆర్. డిపోలో మార్చాలని సచివాలయం సిబ్బంది తో ఎన్నో సార్లు మొర పెట్టిన, మొర అలాకించే వారు లేరు ప్రజలు అధికారులు చుట్టూ మండలం అధికారులు చుట్టు తిరగడం కాదు అన్ని పనులు ఇంటి వద్దే చేస్తారు అని గ్రామ వాలెంటీర్స్ పింఛన్ పంచడం కోసమే ఇ తర విషయాలు పై శ్రద్ధ. చూపడం లేదని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు ఐదు నెలలు నుండి బియ్యం ఇవ్వడం లేదని ఐదు కుటుంబా లు సచివాలయం ఇబ్బంది తో రెవిన్యూ అధికారి వి. ర్ గారికి ఎంత ప్రదేయపడి ఎన్నో సార్లు చెప్పిన పట్టించు కొనే దాకలు లేవు మేము గిరిజన పేద కుటుంబం నిత్యావసర సరుకులు కోసం సుమారు ఐదు కిలోమీటర్లు వెల్లసిందే, మా భీంపోలు గ్రామం లో డి. ఆర్. డిపో ఉంది కాని ఊర్లో ఇవ్వడం లేదని ఐదు నెలలు నుండి అధికారులు చుట్టు తిరిగిన ఫలితం లేదు మా బియ్యం కార్డులు భీం పోలు డిపోలో బియ్యం ఇచ్చే విందంగా చేయండి అని అధికారులకు మొర పెట్టుకున్నా పని చేయడం లేద ని దోనేరు సన్యాసి తెలిపారు,

## మృతి చెందిన సీనియర్ కార్యకర్తకు నివాళ్లు



నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

కొయ్యూరు (విజయభాను న్యూస్): కొయ్యూరు మండలం మూలపేట పంచాయతీ మర్రిపాలెం టిడిపి సీనియర్ కార్యకర్త కొరగి బాలరాజు ఆత్మకు శాంతి కలగాలని పలువురు టిడిపి నాయకులు కోరారు. మూలపేట బాలరాజు స్వగృహంలో పెద్దకర్మ కార్యక్రమానికి చేరుకున్న గోమంరామకృష్ణరాజు, కిముడు శ్రీరాములు, మార్కెటింగ్ డైరెక్టర్ అరిమళ చలపతి, వైస్ సర్పంచ్ జి.శ్రీనివాస్, మాజీ మండల పార్టీ సెక్రెటరీ. జి.వరహాలు, టిడిపి నాయకులు, తదితరలు బాలరాజు చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు.

## అప్పన్న సన్నిధిలో డిప్యూటీ మేయర్ దంపతులు



సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని శనివారం జివిఎంసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ దంపతులు దర్శించుకున్నారు బీస్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా వీరు స్వామి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు లు వీరికి ప్రసాదాలు అందజేయగా అర్చక స్వాములు ఆశీస్సులు అందించారు వీరితోపాటు అప్పన్న దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు సూరిబాబు ట్రస్ట్ బోర్డ్ ప్రత్యేక ఆహ్వానితులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్లశ్రీనుబాబు తదితరులు కూడా స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు.

## అక్రమ లేఅవుట్‌లో హెచ్చరిక బోర్డు తొలగింపు

మాకవరపాలెం : తామరంలోని అక్రమ లేఅవుట్‌లో పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి తొలగించారు. దీనిపై కార్యదర్శి కృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ ఆక్రమణలు గుర్తించి, గత నెలలో ఈ బోర్డును ఏర్పాటు చేశారు. ఇదిలా ఉంటే గతంలో కూడా ఇదే ప్రదేశంలో ఏర్పాటు చేసిన బోర్డును తొలగించారు.

# అప్పన్న ను దర్శించుకున్న మంత్రి అవంతీ దంపతులు





సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారిని శనివారం వైఎస్సార్సీపీ మంత్రి అవంతీ సతీ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలుకగా అంతరాల యంలో పూజలు అనంతరం కప్పస్థంబ ఆలింగనం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకోగా వీరికి వైదికులు బేడా మండపంలో వేద ఆశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు వీరికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# భీష్మ ఏకాదశి సందర్భంగా భక్తులతో జన సంద్రంగా మారిన రత్నగిరి





అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో శనివారం భీష్మ ఏకాదశి సందర్భంగా భక్తులతో రత్నగిరి జన సంద్రంగా మారింది.

భీష్మ ఏకాదశి సందర్భంగా వేకువ జామున రెండు గంటలకు శ్రీ స్వామి,అమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి పంచామృతాలతో అభిషేకించి,నూతన పట్టు వస్త్రములు ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు తెల్లవారు జామున మూడు గంటల నుండి దర్శన భాగ్యం కల్పించారు.భీష్మ ఏకాదశి మహా పర్వదినం కావడంతో రత్నగిరికి వచ్చే భక్తుల రద్దీని ముందుగానే ఊహించిన దేవస్థానం అధికారులు తెల్లవారు ఝామున ఒంటి గంట నుండి వ్రతం టిక్కెట్లు విక్రయించి రెండు గంటల నుండి వ్రతములు ప్రారంభించి మూడు గంటల నుండి శ్రీ స్వామివారి దర్శనం ఏర్పాట్లు చేసారు.

ముఖ్యంగా క్యూ లైన్ లో ఉండే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాలు, బిస్కెట్లు వితరణ చేసారు.శ్రీ స్వామివారి ఆలయాన్ని వివిధ రకాల సుగంధ భరితమైన పుష్పాలతో అలంకరించారు.

# ఆరోగ్యశ్రీ ద్వార ఆరోగ్య భద్రత - ముఖ్యమంత్రి వైయస్ జగన్ లక్ష్యం ... కెకె .రాజు



కంచరపాలెం (విజయభాను న్యూస్) : పెద్ద , మద్య తరగతి ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వార ఆరోగ్య భద్రత కల్పించేందు కు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా శ్రమిస్తున్నారని విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త , రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె.రాజు పెర్కొన్నారు . ఈమేరకు ఉత్తర నియోజక వర్గం పార్టీ కార్యలయంలో ముఖ్యమంత్రి సహయ నిధి ( ఎల్ .ఓ .టి ) చెక్కులను లబ్ది దారులకు శనివారం అందజేసారు . ఈసందర్బంగా కెకె.రాజు మీడియాతో మాట్లాడారు . రాష్టంలో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అదేశాల మేరకు రాష్ట్రం లో ఉన్న ప్రతి పౌరుడికి ఆరోగ్య భద్రత కల్పిస్తూ దివంగత నేత వైయస్ .రాజశేఖర్ రెడ్డి తీసుకుని వచ్చిన ఆరోగ్యశ్రీ లో అని రకాల వ్యాదులను చేర్చి వెయ్యి రూపాయల ఫీజ్ నుండి పది లక్షల వ్యయం వరకు ఆరోగ్యశ్రీ వర్తించే విదంగా సంచలనాత్మక మార్పులు చేసారని గుర్తు చేసారు . ఆరోగ్యశ్రీ ద్వార వైద్యం పొందుతున్న రోగులకు మన రాష్ట్రం తో పాటుగా ఇతర రాష్ట్రల్లో మెరుగైన వైద్యం పొందేందుకు వెసులుబాటు కల్పించారని అన్నారు .అదే విదంగా దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి సైతం ఆరోగ్యశ్రీ ద్వార చికిత్స అందించి వారికి నెలకు 10 వేల రూపాయలు పెన్షన్ అందిస్తునట్లు వెళ్లడించారు .కొంతమంది సంకేతిక సమస్యతో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహయ నిధి ( ఎల్ .ఓ .టి ) ద్వార ప్రయోజనం పొందలేని వారిని గుర్తించి ముఖ్యమంత్రి సహయ నిధి మెడికల్ రీయంబర్స్మెంట్ ద్వార ధరఖాస్తు చేసుకున్న 24 గంటల వ్యవధిలో ముఖ్యమంత్రి సహయ నిధి నుండి ఆర్థిక సహయం అందజేయడం జరుగుతుందన్నారు . ఒక్క ఉత్తర నియోజక వర్గం నుండి వందలాది మంది కి కొట్లాది రూపాయల లబ్ది చేకూరిందని అన్నారు .గత టీడీపీ ప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రి సహయ నిధి అందాలంటే జన్మభూమి కమిటీ సభ్యులకు ముడుపులు చెల్లించే పరిస్థితి ఉండదని ఆరోపించారు .ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వ హయాంలో సచివాలయాల ద్వార ఉచితంగా సేవలు వినియోగించుకువచ్చని అన్నారు .కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టమూరి సతిష్ , కార్పొరేటర్ లు అనిల్ కుమార్ రాజు , రెయ్యి వెంకట రమణ , బాణాల శ్రీనివాస్ , నీలి రవి తదితరులు పాల్గొన్నారు .

# సత్యదేవుడ్ని దర్శించిన పద్మశ్రీ గరికపాటి నరసింహారావు దంపతులు



అన్నవరం, (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్న వరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి వార్ని పద్మశ్రీ మహా సహస్రవధాని గరికపాటి.నరసింహారావు దంపతులు శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు,పిఆర్వో కొండలరావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేశారు.

అనంతరం ఈవో త్రినాధరావు శ్రీ స్వామివారి ప్రసాదమును ,శేష వస్త్రమును అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాష్టారు, సూపరింటెండెంట్లు కంచి.మూర్తి,ఐ.వి.రామారావు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే నా ఏకైక లక్ష్యం-సర్పంచ్ సిరిపురపు







పరవాడ (విజయభాను న్యూస్) : గ్రామాభివృద్దే నా ఏకైక లక్ష్యమనీ పరవాడ నూతన సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు అన్నారు.శనివారం అయన విజయభాను ప్రతినిధితో మాట్లడుతూ గ్రామాన్ని పారిశుధ్యరహిత స్వచ్ఛమైన గ్రామంగా అభివృద్ధిచేస్తానని అయన అన్నారు. పరవాడ గ్రామంలో గత వారంరోజులు నుంచి శరవేగంగా పారిశుధ్యపనులు జరుగుతున్నాయని అన్నారు.పంచాయతీపరిధిలో ప్రధాన రహదారులు మరియు వీధులలో రోడ్లకు ఇరువైపులా ఉన్న కాలువల్లో పారిశుధ్య సిబ్బంది సాయంతో పూడికలు తీయించడం,రోడ్లకు ఇరువైపులా గుబురుగా పెరిగిన పిచ్చిమొక్కలను మరియు రోడ్లకు మద్యలో ఉన్న మట్టి దిబ్బలను తొలగించడం వంటి కార్యక్రమాన్ని చేపట్టామని, తొలగించిన పూడికలను,పిచ్చిమొక్కలను ట్రాక్టర్ సాయంతో ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డుకు తరలిస్తున్నామని తెలిపారు.గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా ఉంచడంలో ప్రజలందరూ భాగస్వాములు అవ్వాలని తమ వంతు భాధ్యతగా ఇంటిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,బహిరంగప్రదేశాలలో చెత్తను విసిరేసే చెడు సంస్కృతికి స్వస్తి పలికి గ్రామంలో ప్రతీ వీధిలోకి వస్తున్న చెత్త సేకరణ వాహనానికి చెత్తను అందించే మంచి సంస్కృతిని ప్రతీ ఒక్కరు అలవర్చుకోని,అరోగ్యవంతమైన,అందమైన,స్వచ్ఛమైన నవసమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరు దోహదపడాలని ఈ సందర్భంగా సర్పంచ్ సిరిపురపు పిలుపునిచ్చారు. అలాగే వీది కొళాయిలు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతాను అని అన్నారు. పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ నాయకత్వంలో పరవాడ మండలపరిషత్ అధ్యక్షులు పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు సారధ్యంలో పరవాడ జెడ్పీటీసి పియస్ రాజ్ సహాయ సహకారాలతో ఎమ్మెల్యే, మండల మరియు జిల్లాపరిషత్ నిధులు అత్యధికంగా గ్రామానికి వచ్చేలా కృషి చేసి వారి సహకారంతో గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ అప్పలనాయుడు వెల్లడించారు. పరవాడ గ్రామాభివృద్ది అన్ని విధాలా సహకరిస్తున్న ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజా కు,ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనువాస్ కు, జడ్పిటిసి పియస్ రాజ్ కు సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు.

# ఘనంగా శ్రీపోలమాంబ అమ్మవారి ఉత్సవం



పరవాడ (విజయభాను న్యూస్ ) : పరవాడ మండలం, జాజులవానిపాలెం గ్రామంలో శ్రీపోలమాంబ అమ్మవారి 14వ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అందుకూరి సురేష్ పంతులు ఆధ్వర్యంలో పాలాభిషేకాలు, కుంకుమ పూజలు జరిగాయి. వైసిపి ఇంచార్జిలు అప్పికొండ మహాలక్ష్మినాయుడు, కాసు అంజిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# అరకును మర్రి కామయ్య జిల్లాగా ప్రకటించాలి

## జిల్లా సాధన సమితి డిమాండ్



అరకులోయ (విజయభాను న్యూస్) : అరకు నియోజకవర్గం పరిధిలో ఉన్న హుకుంపేట మండలం కామయ్యపేట వాసి, స్వతంత్ర సమరయోధులు మర్రి కామయ్య పేరట అరకు జిల్లాగా ప్రకటించాలని అరకు జిల్లా సాధన సమితిశనివారం డిమాండ్ చేసింది. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఘంటన్నదొర మల్లుదొర తదితర పోరాట యోధులతో కలసి భాతర మాత బానిస సంకెళ్లను తెంచ్చేందుకు గిరిజనుల తరపున పోరాడిన వీరుడు కామయ్య గారని సమితి కొనియాడింది. అటువంటి పోరాట యోధుడు పేరుతో అరకు జిల్లాను ప్రకటించాలని అదీ అరకు కేంద్రంగానే ఉండాలని ఈ సమితి కోరింది. అరకు కేంద్రంగా జిల్లా ప్రకటించకపోవడానికి నిరసనగా హుకుంపేట మండలంలో డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం అరకు జిల్లా సాధన సమితి నినాదాలు చేసింది. పాలకుల ఆలోచనా తీరు మారాలని, ఇచ్చిన మాటకు కట్టుబడి అరకు కేంద్రంగా జిల్లాను ప్రటించాలని డిమాండ్ చేసింది. తమ ప్రాంత వాసి, గిరిజన ముద్దుబిడ్డ, స్వతంత్ర సమరయోధులు మర్రి కామయ్యపేరట అరకు జిల్లాకు కమ్మయ్య పేరు చేయాలని కోరింది. జిల్లాల పునర్విభజన నేపథ్యంలో పార్లమెంట్‌ను జిల్లాగా ప్రకటిస్తున్న ఈ తరుణంలో అరకు కేంద్రంగా మర్రి కామయ్య జిల్లాగా అరకు జిల్లాను ప్రకటించాలని డిమాండ్ చేసింది ఆ సమితి. కామయ్య గారి పేరుతో జిల్లాను ప్రకటిస్తే స్వతంత్ర సమరయోధుల త్యాగాలకు విలువనిచ్చిన ప్రభుత్వంగా వైసీపీ చరిత్రలో నిలిచిపోతుందని సమితి చెప్పింది. చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లెక్కించదగ్గ వ్యక్తి కమ్మయ్య అని అటువంటి వీరుడి త్యాగలను విస్మరిస్తే చరిత్ర క్షమించబోదని, ఈ త్యాగమూర్తి పేరుతో జిల్లాగా ప్రకటించి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలివాలని పిలుపునిచ్చారు. అరకు కేంద్రంగా మెడికల్ కాలేజీ వస్తుందని ఎంతో ఊరించి అది వేరే ప్రాంతానికి తరలించారని, గిరిజన యూనివర్సిటీ కూడా అరకులోనే నెలకొల్పుతామని చెప్పి అదీ వేరే చోటకు తరలించేశారని ఆవేదన వ్యక్తం చేసింది. అరకు ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించిన ఈ ప్రభుత్వానికి అరకు కేంద్రంగా మర్రి కామయ్య పేరిట జిల్లాగా ప్రకటించి కాస్త అయినా ఇక్కడ వారి ఆగ్రహాన్ని తగ్గించే అవకాశం ఉందని ఆ పనైనా ఈ ప్రభుత్వం చేయాలని కోరింది. ఈ కార్యక్రమంలో అరకు జిల్లా సాధన సమితి అధ్యక్షులు బీబీ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు పెట్టెలి దాసుబాబు, బూర్జా లక్ష్మి, తెలుగుదేశం నాయకులు నాగేశ్వరరావు, జేఏసీ నాయకులు చట్టు మోహన్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు కు సన్మానం



**యస్టీ కమీషన్ సభ్యురాలు కొర్రరామలక్ష్మిణి సన్మా నిస్తున్న ఎమ్పీపి శెట్టి నీలవేణి,మార్కెట్ డైరెక్టర్ కొర్రసూర్యనారాయణ, తదితరులు**

అనంతగిరి (విజయభాను న్యూస్) : రాష్ట్ర ఎస్.టి కమిషన్ మెంబర్ నూతనంగా నియమించిన అనంతగిరి మండలం కు చెందిన కొనాపురం పంచాయతీ కొర్రా రామలక్ష్మి ని ఘనంగా మండల కేంద్రంలో సన్మానించారు. శనివారం నాడు జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎం.పి.పి నిలవేణి, జిలాపరిషత్ సభ్యులు గంగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్రా సూర్యనారాయణ ముఖ్య అతిధులు గా పాల్గొని ఈ సన్మానం నిర్వహించారు. మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యక్తలు మాట్లాడుతూ సర్పంచ్ నుండి అంచెలంచెలుగా ఎదిగిన రామలక్ష్మి ఇప్పుడు రాష్ట్ర స్థాయి పదవి రావడం ఎంతో అదృష్టం అని అలాగే మన అనంతగిరి మండలం కు కేటాయింపు జరగడం మన మండల ప్రజలు భాగ్యము చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామలక్ష్మి మాట్లాడుతూ గిరిజన ప్రజల యోగ క్షేమాలుతెలుసుకుని పరిష్కారం చేసేందుకు ఈ పదవి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అదేవిధంగా నాకు ఈ పదవి కేటాయించిన ముఖ్యమంత్రి జగనన్న కు, రాజ్యసభ సభ్యులు సాయికి, స్థానిక శాసన సభ్యులు చెట్టి పాల్గుణ, జిసిసి చైర్మన్ స్వాతిరాణి, లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాగి అప్పారావు, శెట్టి నారాయణ, శెట్టి లక్ష్మణరావు సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఇ క్రాప్ లో నమోదు కావాలి

## రైతులకు సహాయం చేయడమే సీఎం జగన్ ఆశయం

### డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్




శ్రీకాకుళం (విజయభాను న్యూస్) : రైతులు ఇ క్రాప్ లో నమోదు కావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ పిరియ విజయ సాయిరాజ్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పటిష్టంగా పనిచేస్తుందన్నారు. సమావేశంలో చర్చించిన సమస్యలు పరిగణనలోకి తీసుకోవడం జరుగుతోందని అన్నారు. రైతుకు సహాయం చేయాలని ముఖ్య మంత్రి ఆశయమని ఆయన చెప్పారు. ప్రభుత్వం రైతుల పట్ల సానుకూలంగా ఉందని ఆయన తెలిపారు. ఇ క్రాప్ నమోదు అత్యంత అవసరం అని, రైతులు నమోదు చేసుకోవాలని వివరించారు. ఆర్.బి.కె లు ఎంతో ప్రయోజనకరమని ఆయన పేర్కొన్నారు. అవగాహన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధలతో కలిసి పనిచేయడం వలన ప్రభుత్వ విధానాలు విజయవంతం అవుతాయని పేర్కొన్నారు.

రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ ఉపాధి హామీలో పనిచేస్తున్న వారిపై వచ్చిన పిర్యాదులు, చర్యలపై వివరాలు సమర్పించాలని ఆదేశించారు. రూ.180 కోట్లతో జరుగుతున్న మెటీరియల్ కాంపోనెంట్ పై సరైన ప్రతిపాదనలు ఉండాలని ఆయన తెలిపారు. ఎం.ఎల్.ఎస్ పాయింట్లు మార్పు వలన ప్రజలకు ఇబ్బందులు ఎదురు అవుతాయని ఆయన చెప్పారు. ఇ క్రాప్ నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. పట్టణ పరిధిలో ఉన్న వ్యవసాయ కనెక్షన్లను విద్యుత్ ఇవ్వాలని ఆయన సూచించారు. ప్రజాప్రతినిధులు అధకారుల దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలకు స్పందించి వివరాలు సమర్పించాలని ఆయన ఆదేశించారు.

రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ఉపాధి హామీ పై పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలపై చర్యలు తీసుకోవటం పట్ల నిర్దిష్ట సమయం పాటించాలని సూచించారు. గృహ నిర్మాణంలో జెఇ లాగిన్ నుండి వచ్చిన అర్హులను కూడా డిఇలు తిరస్కరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ముందస్తు చెల్లింపులు చేయని రేషన్ డీలర్లపై చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాలు ముఖ్య మంత్రి మానస పుత్రిక అన్నారు. ఆర్.బి.కే ల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం కేవలం రెండవసారి అని గుర్తు పెట్టుకోవాలని ఆయన తెలిపారు. రైతులు ఇ క్రాప్ చేసుకోవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలులో రైస్ మిల్లులకు లక్ష్యం నిర్దేశిస్తున్నామని చెప్పారు. అందరూ సమష్టిగా పనిచేయడం ద్వారా వ్యవస్థ మెరుగు పడుతుందని ఆయన వివరించారు. పలాస ప్రాంతంలో పట్టణ ఫీడర్ నుండి వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వడం లేదని, పరిశీలించాలని పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జెడ్పీటీసీ, ఎం.పి.పిలు ఊపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో జరుగుతున్న పనులు వేగవంతం కావడానికి సహకరించాలని పేర్కొన్నారు.

జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ పిరియ విజయ సాయిరాజ్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి ఆశయాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు జరగాలన్నారు.

శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వానికి సరైన సూచనలు చేయడం ద్వారా మంచి విధానం రూపొందగలదని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో దాదాపు ఒకే పంట పండించడం జరుగుతోందని తెలిపారు. రైతులకు పంటల విధానంపై వ్యవసాయ శాఖ తగు సూచనలు చేయాలని కోరారు. రీ సర్వే జరుగుతున్నందున ఇ క్రాప్ కు కొంత వెసులు బాటు కల్పించుట ప్రయత్నించాలని సూచించారు. శాసన సభ్యులు కంబాల జోగులు మాట్లాడుతూ రాజాం నియోజక వర్గానికి ఒక రీచ్ కేటాయించాలని కోరారు. శాసన సభ్యులు రెడ్డి శాంతి మాట్లాడుతూ గిరిజనులు గృహ నిర్మాణంలో పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గిరిజనులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. జెడ్పీ ఉపాధ్యక్షులు ఎస్. జగన్మోహన రావు మాట్లాడుతూ ఉపాధి హామీ లో నియామకాల పట్ల స్పష్టత ఇవ్వాలని కోరారు. డీలర్ల నోటిఫికేషన్ పెండింగ్ లో ఉందని, నియామకాలు చేపట్టాలని సూచించారు.

జాయింట్ కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ఇసుకకు స్టాక్ పాయింట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. వివిధ పథకాల క్రింద శత శాతం అర్హత కలిగిన వారికి మాత్రమే మంజూరు అవుతోందని స్పష్టం చేశారు. సచివాలయం వ్యవస్థ ద్వారానే సమర్పించుకోవాలని ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన వారికి మాత్రమే మంజూరు చేయడం ద్వారా పారదర్శకత పెరిగిందని ఆయన చెప్పారు.

జాయింట్ కలెక్టర్ ఎం. విజయ సునీత మాట్లాడుతూ పౌర సరఫరాల విధానం పటిష్టంగా అమలుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆమె చెప్పారు.

జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ హెచ్. కూర్మా రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ నక్కా గణపతి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కె. శ్రీధర్, జిల్లా సరఫరా అధికారి డి.వి.రమణ, ఇపిడిసిఎల్ పర్యవేక్షణ ఇంజినీర్ ఎల్. మహేంద్ర తదితరులు శాఖా పరమైన వివరాలు తెలిపారు. పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.జయంతి మాట్లాడుతూ జిల్లాలో 798 రైతు భరోసా కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోందని అన్నారు. ఇప్పటి వరకు 4.33 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు.

సభ్యులు మాట్లాడుతూ గృహ నిర్మాణ బిల్లులు అందాల్సి ఉందని, అర్హులైన వారికి గృహాలు మంజూరు కావాలని తెలిపారు. కొన్ని లే అవుట్లు గ్రామానికి దూరంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత ఉందని వివరించారు. సొంత ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఎవరు ఇస్తారో వివరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎం.ఎల్.ఎస్ పాయింట్ల నుండి వచ్చే సరుకులలో తూకం తక్కువగా వస్తుందని పలువురు సభ్యులు పేర్కొన్నారు. సోంపేట మండలంలో ఇ కెవైసి లేదని 2 వేల టన్నుల బియ్యం సక్రమంగా పంపిణీ కాలేదని, 3 నెలలు క్రితం పిర్యాదు చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలు మొత్తం ఇప్పటికీ అనేక మందికి జమ కాలేదన్నారు. మెలియపుట్టి మండలంలో లక్ష్యాలు పూర్తి చేశామని సిబ్బంది చెపుతున్నారని, వంగర మండలంలో కొనుగోలు చేయడం లేదని తెలిపారు. చెక్ పోస్టులపై గట్టి నిఘా పెట్టాలని కోరారు.

ఈ సమావేశంలో శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్, జెడ్పీ ఉపాధ్యక్షులు పాలిన శ్రావణి, పొందర కార్పొరేషన్ చైర్ పర్సన్ రాజాపు హైమావతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి.లక్ష్మీపతి, జెడ్పీటీసీలు, ఎం.పి.పి తదితరులు పాల్గొన్నారు.

# 27వ వార్డులో వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ



దొండపర్తి (విజయభాను న్యూస్): కొత్త జిల్లాల పాలన ఉగాది నుంచి ప్రారంభిస్తున్నట్లు సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో సీఎం జగనన్న కి ధన్యవాదములు తెలుపుతూ 27వ వార్డు వైఎస్సార్సీపీ నాయకులు జి.ఈశ్వర్ రెడ్డి, పెద్దరాజు, సిహెచ్ ఈశ్వర్ రెడ్డి(బాలుడు) ఆధ్వర్యంలో శనివారం ఉదయం దొండపర్తి లో రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ చేతులు మీదుగా వృద్ధులకు, మహిళలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ముందుగా ఎరుకుమాంబ ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో సీతంరాజు సుధాకర్ పాల్గొని, అమ్మవారి ఆశీర్వాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జ్ పచ్చరపల్లి రాము, 27వ వైఎస్సార్సీపీ నాయకులు మద్ది సుధాకర్ రెడ్డి, కొల్లి రవీంద్రరెడ్డి, D. రమణ(Lic) , సదాశివుని ఈశ్వరరావు , కన్నారెడ్డి, గురివిందర్ రెడ్డి , కుమార్ రాజు, ప్రదీప్, లంక శ్రీను, వి.జయరాజారెడ్డి, Ch. సాయిరాం రెడ్డి, చిన్ని, చిరంజివి, పులి గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ 365 మంది కార్యకర్తలతో 365 జెండాలతో దీక్ష




గాజువాక : (విజయభాను న్యూస్ ): విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద 365 రోజులు పూర్తయిన సందర్భంగా 365 మంది కార్యకర్తలతో 365 జెండాలతో శనివారం రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని కొనసాగించారు. దీనిని ఆనాడు విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అన్న నినాదంతో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం లో బుల్లెట్ తగిలి నేటికీ సజీవుడుగా ఉన్న శంకర్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాలను గౌరవించి నిర్ణయాలు తీసుకునే వని ఆయన అన్నారు. కానీ నేటి ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాలను గాని, ప్రజల నిర్ణయాలను గాని పరిగణలోకి తీసుకోకుండా ప్రవర్తిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనుక ఈ ఐక్య ఉద్యమాలను మరింత బలోపేతం చేయవలసిన ప్రాధాన్యత ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు.

స్థానిక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరిస్తు తీవ్ర నిర్బంధాలు చేస్తున్నదని ఆయన వివరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థనను మన్నించి తమ నిర్ణయాలను పునరాలోచించాలని ఆయన డిమాండ్ చేశారు.

విశాఖ ఉక్కు పరిరక్షణా పోరాట కమిటీ చైర్మన్లు సి హెచ్ నర్సింగరావు, మంత్రి రాజశేఖర్, డి ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్రం నిర్ణయాన్ని ఉపసంహరించుకునే ఎంతవరకు ఈ పోరాటాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టంచేశారు. ఇప్పటికే 13 జిల్లాలలో సదస్సులు నిర్వహించి వారి మద్దతును కూడగట్టాలని వారు వివరించారు. కోటి సంతకాల సేకరణ లో అనేక మంది యువత, మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం తమ సంతకాలతో నిరసనను తెలియజేశారు వారన్నారు. ఈ ఉద్యమంలో భాగంగా ఆదివారం " జైల్ భరో" కార్యక్రమంతో తమ నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు.

ఈరోజు ఆర్చి వద్ద 366 వ రోజు జరుగుతున్న రిలే నిరాహార దీక్ష లో విశాఖ ఉక్కు కర్మాగారం నుంచి ప్రతినిధులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్న

దీక్ష కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్ , స్థానిక కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు, పోరాట కమిటీ ప్రతినిధులు జె అయోధ్య రామ్, గంధం వెంకట్రావు, కె. సత్యనారాయణ రావు, వై మస్తానప్ప, బొడ్డు పైడిరాజు, వి రామ్ మోహన్ కుమార్, గణపతి రెడ్డి, కొమ్మినేని శ్రీనివాస్, వరసాల శ్రీనివాస్, డి సురేష్ బాబు, సిహెచ్ సన్యాసిరావు, డి వి రమణారెడ్డి, జి ఆర్ కె నాయుడు, మహాలక్ష్మి నాయుడు, బి డేవిడ్, సింహాద్రి, పరంధామయ్య ఒప్పంద కార్మిక సంఘాల ప్రతినిధులు పి. శ్రీనివాసరాజు, అవతారం, తాతారావు, పిట్టా రెడ్డి ప్రతినిధులు బిఎంకె నాయక్, ఏవి రావు, కె. బాలశౌరి, వి ప్రసాద్, త్రినాథ్, బి సత్యనారాయణ, మురళి, ఎస్ కె భాష తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి




అచ్యుతాపురం ( విజయభాను న్యూస్ ) : స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన అచ్యుతాపురం సెంటర్లో విశాఖ ఉక్కు అమ్మకానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించి నేటికి సంవత్సరం అయినదని , ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని శనివారం అచ్యుతాపురం సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునేంత వరకు పోరాటం కొనసాగుతుందన్నారు . 32మంది ప్రాణ త్యాగాల తో 22 వేల ఎకరాలు భూములు త్యాగం చేసిన నిర్వాసితులు, లక్ష మంది ఆధారపడి జీవిస్తున్నారన్నారు . బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమంలో పాల్గొంటున్నాయన్నారు . విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని విశాఖ స్టీల్ ప్లాంట్ కి సొంత గనులు కేటాయించాలని జరుగుతున్న పోరాటం ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మ గౌరవం కాపాడుకోవడమే అన్నారు . ఈ ఉద్యమంలో రాష్ట్రం ప్రజలు అంతా ఒక్కటై ఐక్యంగా నిలబడి వారి పోరాటానికి అండగా నిలబడాలని కోరుతున్నామన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రొంగలి రాము , మండల కార్యదర్శి కూండ్రపు సోమునాయుడు, ఏ రమణబాబు , చిన్నారావు , తిరుమలరావు వెంకన్న , వరలక్ష్మి , జాన్, పైడమ్మ తదితరులు పాల్గొన్నారు .

# ఆత్మనిర్భార్ భారత్ క్యాంపెయిన్ ముగింపు కార్యక్రమం




కొయ్యూరు(విజయభాను న్యూస్) : కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్రం విశాఖపట్నం వారి సహకారంతో లిఫ్ట్ రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఐదు రోజుల ఆత్మనిర్భార్ భారత్ క్యాంపెయిన్ యొక్క ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎస్.చంద్రరావు మాట్లాడుతూ దేశంలో ప్రవేశపెట్టిన ఏ పథకం అయిన యువత అభివృద్ధి కొరకేనన్నారు. వారు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి అయినట్టేనన్నారు. లిఫ్ట్ రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ సిహెచ్వివిఎస్ఆర్.ప్రసాద్ మాట్లాడుతూ దేశానికి ఆదర్శంగా యువత తయారు కావాలన్నారు. గిరిజన పరియోజన్ ప్రముక్ ధర్మజాగరణ సమితి, ధర్మాచారి డివిడి.ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో యువత చెడుదోవ పట్టకుండా ఉండేందుకు వారు విద్యను ఆధారంగా చేసుకొని బంగారు భవిష్యత్ని నిర్మించు కోవలన్నారు. ఈ కార్యక్రమంలో లిఫ్ట్ రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ జాయింట్ సెక్రటరీ బి.నగేష్, సీనియర్ అడ్వయిజర్ వి.ఎ.రావు, శ్రీవేమ యువజన సేవ సంఘం అధ్యక్షులు బోళెం శివ, గ్రామ సచివాలయ మహిళా పోలీస్ విజయలక్ష్మి, సచివాలయ ఏఎన్ఎం రాజేశ్వరి, ఎన్వైకె టైలోరింగ్ ఇన్స్ట్రక్టర్ ఎస్.రాజేశ్వరి, ఎస్ఎస్ఎఫ్ ధర్మ ప్రచారకర్త ఎస్.సన్యాసిరావు, కన్వీనర్ ఎం.శ్రీను, ఎన్వైకె.వాలంటీర్లు కె.సత్యసాయి, లింగమూర్తిలు, వివిధ గ్రామాల నుంచి యువతీ యువకులు పాల్గొన్నారు.



కొండబ గ్రామంలో మంచినీటి సౌకర్యం కోసం స్థల పరిశీలన చేసిన జెడ్పిటిసి దీసరి గంగరాజు

# విశాఖ శారదాపీఠానికి డీజీపీ గౌతమ్ సవాంగ్

- పీఠం ప్రాంగణంలో ఉన్న దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు
- పీఠాధిపతుల ఆశీర్వచనం అందుకున్న డీజీపీ, అధికారులు



**విశాఖ సిటీ/పెందుర్తి (విజయభాను న్యూస్)** : ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) గౌతమ్ సవాంగ్ విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహా స్వామి, శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వాములను భక్తిపూర్వకంగా కలుసుకుని స్వామీజీ ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం పీఠం ప్రాంగణంలో కొలువై ఉన్న రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని సందర్శించి పలు దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేసారు. పీఠం వార్షిక మహోత్సవాలకు అనివార్య కారణాల వల్ల రాలేక పోయామని డీజీపీ గౌతమ్ సవాంగ్ తెలెపారు. డీజీపీ గౌతమ్ సవాంగ్ వెంట అడిషనల్ డీజీ(లా అండ్ ఆర్డర్) రవిశంకర్, అడిషనల్ డీజీ(గ్రేహౌండ్స్) ఆర్కే మీనా, విశాఖ రేంజ్ ఐజీ కాళిదాసు రంగారావు ఉన్నారు.



# ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ, మిలాన్-2022 ఏర్పాట్లు వేగవంతం కావాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.సమీర్ శర్మ







విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరంలో ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ, మిలాన్ - 2022 జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మ నగరంలోని పలు ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జునతో కలసి శనివారం పర్యటించారు. రామకృష్ణ బీచ్ లో వేదిక వద్ద నిర్వహించు కార్యక్రమాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నేవీ అధికారి జి. కృష్ణ కుమార్ విపులంగా వివరించారు. బీచ్ లో బారికేడ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, కార్యక్రమాన్ని ప్రజలు తిలకించేందుకు ఎల్ ఇ డి స్క్రీన్ ల ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వేదిక వద్ద పలు కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ వివరించారు. టియు-142 ప్రదర్శన శాల ను సందర్శించారు. ఆర్కే బీచ్ లో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ఆజాదికా అమృత్ మహోత్సవ్ లో భాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ పైలాన్ ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. సమీర్ శర్మ, జిల్లా కలెక్టర్ మల్లికార్జున్, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ ఆవిష్కరించారు. విశాఖ ప్రకృతి పరంగా చాలా అందంగా ఉంటుందని, పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని, నగరాన్ని పరిశుభ్రతతో పాటు సుందరంగా ఉంచాలని పేర్కొన్నారు. అక్కడ నుండి కాన్వెంట్ జంక్షన్ కూడలి, ఐఎన్ఎస్ డేగ, షీలా నగర్ రోడ్(జాతీయ రహదారి), హెచ్ పి సిఎల్ రహదారులు, డాక్ యార్డు, షిప్ యార్డ్, సింధియా నుండి మల్కాపురం వైపు వెళ్లే రోడ్లు పరిశీలించారు. రహదారులు మరమ్మత్తు పనులు, రంగులు వేయడం వంటి పలు అంశాలను గూర్చి కలెక్టర్ ప్రధాన కార్యదర్శికి వివరించారు. పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ కు సూచించారు. ఈ పర్యటనలో జివిఎంసి కమిషనర్ లక్ష్మీషా, విఎంఆర్డిఎ కమీషనర్ వెంకట రమణారెడ్డి, పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్, ఆర్డీవో పెంచల కిషోర్, సిఎంఓ శాస్త్రి, పోర్టు అధికారులు, ఆర్ అండ్ బీ అధికారులు, జాతీయ రహదారి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అర్జీలపై రోజులో కొంత సమయం కేటాయించాలి


## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. సమీర్ శర్మ

విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : స్పందన అర్జీలపై ప్రతీ రోజు కొంత సమయం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన అర్జీలపై జిల్లా కలెక్టర్ డా. మల్లిఖార్జునతో కలసి జిల్లా అధికారులతో ఆయన సమీక్షించారు. స్పందన లో వచ్చిన అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎ లో లేకుండా చూడాలని సూచించారు. బియాండ్ ఎస్ఎల్ఎలో ఉన్న ధరఖాస్తులను పరిశీలచి ధరఖాస్తులకు సంబంధించి సమాధానాలను పరిశీలించారు. దరఖాస్తుదారులకు సమాధానం ఇచ్చే సమయంలో ఫొటోలు పెట్టాల్సి వస్తే వాటిని అప్ లోడ్ చేయొచ్చని చెప్పారు. ఉదాహరణకు వీధి లైట్లు, చెత్త తొలగింపు వంటి ఫొటోలు అప్ లోడ్ చేయ వచ్చునని వివరించారు.

స్పందన అర్జీలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జివిఎంసి కమిషనర్ లక్ష్మీషా, జిల్లా జాయింట్ కలెక్టర్లు వేణుగోపాల్ రెడ్డి, అరుణ్ బాబు, పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, డిఆర్డిఎ పిడి విశ్వేశ్వరరావు, సిపిఒ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య భద్రత కల్పించడమే సీఎం జగన్ లక్ష్యం

- సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేత
- ఆరోగ్యశ్రీ ద్వార ఇతర రాష్ట్రల్లో మెరుగైన వైద్యం పొందేందుకు వెసులుబాటు
- టీడీపీ హయంలో సీఎంఆర్ఎఫ్ అందాలంటే జన్మభూమి కమిటీ సభ్యులకు ముడుపులు చెల్లించే పరిస్థితి వుండేది
- నెడ్ క్యాప్ చైర్మన్, ఉత్తర సమన్వయ కర్త కె.కె రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్) : పేద, మధ్య తరగతి ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వార ఆరోగ్య భద్రత కల్పించేందుకు ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి శ్రమిస్తున్నారని విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు అన్నారు.శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యలయంలో ముఖ్యమంత్రి సహయనిధి (సీ.ఎం.ఆర్.ఎఫ్) కి సంబందించిన 12లక్షల 72వేలు రూపాయల విలువైన చెక్కులను 27మంది లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ రాష్టంలో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి అదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న ప్రతి పౌరుడికి ఆరోగ్య భద్రత కల్పిస్తూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి తీసుకుని వచ్చిన ఆరోగ్యశ్రీ లో అని రకాల వ్యాదులను చేర్చి వెయ్యి రూపాయల ఫీజ్ నుండి పది లక్షల వ్యయం వరకు ఆరోగ్యశ్రీ వర్తించే విదంగా సంచలనాత్మక మార్పులు చేసారని గుర్తు చేశారు.ఆరోగ్యశ్రీ ద్వార వైద్యం పొందుతున్న వారికి మన రాష్ట్రంతో పాటుగా ఇతర రాష్ట్రల్లో మెరుగైన వైద్యం పొందేందుకు వెసులుబాటు కల్పించారని అన్నారు.అదే విదంగా దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి సైతం ఆరోగ్యశ్రీ ద్వార చికిత్స అందించి వారికి నెలకు 10 వేల రూపాయలు పెన్షన్ అందిస్తునట్లు వెల్లడించారు.కొంతమంది ఆరోగ్యశ్రీ ద్వారా ప్రయోజనం పొందలేని వారిని గుర్తించి ముఖ్యమంత్రి సహయ నిధి (%ూాజడజవీ=ఖీ%) ద్వార ధరఖాస్తు చేసుకున్న 24 గంటల వ్యవధిలో ముఖ్యమంత్రి సహయ నిధి నుండి ఆర్థిక సహయం అందజేయడం జరుగుతుందన్నారు.

ఒక్క విశాఖ ఉత్తర నియోజకవర్గం నుండి వందలాది మంది కి కొట్లాది రూపాయల లబ్ది చేకూరిందని అన్నారు.గత టీడీపీ ప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రి సహయ నిధి అందాలంటే జన్మభూమి కమిటీ సభ్యులకు ముడుపులు చెల్లించే పరిస్థితి వుండేదని ఆరోపించారు .ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వ హయాంలో సచివాలయాల ద్వార ఉచితంగా సేవలు వినియోగించుకొవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,స్టాండింగ్ కమిటీ మెంబర్ కె.వి.యన్ శశికళ, కార్పొరేటర్లు కతారి అనిల్ కుమార్ రాజు,పద్మారెడ్డి,గోవింద్, లీలావతి శ్రీనివాస్,కామేశ్వరి, వెంకటరమణ, రజిని,కో-అప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,మాజీ కార్పొరేటర్ రమణి, వార్డు అధ్యక్షులు పైడి రమణ,నీలి రవి,కె.పి రత్నాకర్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి ప్రత్యేక హోదా సాధకుడు జగనే

- ముగిసిన అధ్యాయమని చేతులెత్తేసిన చంద్రబాబు
- ఈనెల17న త్రిసభ్యకమిటీ సమావేశం
- డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్







శ్రీకాకుళం (విజయభాను న్యూస్) : ఏపీకి ప్రత్యేక హెూదా ముగిసిన అధ్యాయమంటూ టీడీపీ అధ్యక్షుడు తన హయాంలో చేతులేత్తేస్తే మా సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రత్యేక హెూదా సాధకునిగా నిలవనున్నారని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఆయన శనివారం సాయంత్రం జిల్లా పరిషత్ సమావేశం అనంతరం మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. సీఎం జగన్ కృషి ఫలితంగా కేంద్రం ఇప్పుడు ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వడానికి సానుకూలంగా ముందుకు వచ్చిందని అన్నారు. ఇందుకోసం ఈనెల 17న తెలుగు రాష్ట్రాల త్రిసభ్య కమిటీ సమావేశం జరగనుందని అన్నారు. ఈ కమిటీలో కేంద్రహెూం శాఖ జాయింట్ కార్యదర్శి, ఏపీ, తెలంగాణల నుంచి ఇద్దరు సభ్యులు ఉంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఏపికి ప్రత్యేక హెూదా, ఏపీ ఫైనాన్స్ కమిషన్ విభజన, పన్ను ప్రోత్సాహకాలు, ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు. ఏపీ, తెలంగాణల మధ్య విద్యుత్ పంపిణీ, పన్నుబకాయిలు, రీసోర్స్ గ్యాప్, విశాఖ రైల్వే జోన్, తదితర అంశాలపై త్రిసభ్య కమిటీ చర్చిస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. అంతా సానుకూలంగా ఉంటుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీ శాసనసభ అధిపతి తమ్మినేని సీతారాం, మంత్రి సీదిరి అప్పలరాజు, జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ, జాయింట్ కలెక్టర్లు శ్రీనివాస రావు, సునీత, ఎమ్మెల్యేలు కంబాల జోగులు, గొర్లె కిరణ్ కుమార్, నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీధర్, పోలాకి జెడ్పిటిసి ధర్మాన కృష్ణ చైతన్య(చిన్నబాబు), పలువురు ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు..

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com